

## ప్రియాంక కోసం

# కర్నాటక పట్టు

- ఇక్కడి నుంచి పోటీ చేయించాలనే ఒత్తిడి
- తెలంగాణలో సోనియా కోసం ఎదురుచూపు

బెంగళూరు, : త్వరలో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేత ప్రియాంక గాంధీ రాష్ట్రం నుంచి పోటీ చేస్తారని గత రెండురోజులుగా చర్చ జరుగుతోంది. ఢిల్లీ నుంచి బెంగళూరు దాకా ఇదే హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పటికే తెలంగాణ నుంచి సోనియాను పోటీ చేయించాలన్న చర్చ సాగుతోంది. లేదా ఆమెను రాజ్యసభకు పంపాలని అనుకుంటున్నారు. కర్నాటక, తెలంగాణల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పడడంతో అగ్రనేతలను తమ రాష్ట్రాల్లో పోటీ చేయించాలన్న పోటీ పెరుగుతోంది. రాహుల్ ఎలాగూ తిరిగి వయనాడ్ నుంచి పోటీ చేస్తారని ప్రకటించారు. ఈ రెండు రాష్ట్రాలకు గాంధీ కుటుంబంతో దశాబ్దాలుగా ప్రత్యేక సంబంధాలు ఉన్నాయి. ఇందిరాగాంధీకి రాజకీయంగా పునర్జన్మ ఇక్కడి నుంచే సాధ్యమైంది.

2వ పేజీలో...

న్యూఢిల్లీ, :పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు కొత్త భవనంలో నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఉదయం 11 గంటలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో చివరి బడ్జెట్ సమావేశం మొదలవుతుంది. ఉభయ సభలను ఉద్దేశించి ముర్ము ప్రసంగిస్తారు. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ గురువారం నాడు ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను లోక్ సభలో ప్రవేశ పెడతారు. ఏప్రిల్– మే నెలలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ను ప్రతిపాదిస్తారు. ఎన్నికల నేపథ్యంలో విధానపర ప్రకటనలు ఏమి ఉ ండకపోవచ్చు. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ కు పార్లమెంట్ ఆమోదం తెలిపితే ఏప్రిల్– జులైకి కావాల్సిన నిధులను ప్రో రేటా ప్రాతిపదికన భారత సంఘటిత నిధి నుంచి తీసుకునే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉంటుంది.



## నేటినుంచి పార్లమెంట్ బడ్జెట్

# సమావేశాలు

### ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం

### ఫిబ్రవరి1న ఆర్థికమంత్రి ఓటాన్ అకౌంట్ బడ్జెట్

2వ పేజీలో...



## రాజ్యసభ పై

# కమలం గురి..

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 30: టార్గెట్.. హ్యాట్రిక్. 4 వందల ప్లస్ అంటూ లోక్ సభ పోల్ మిషన్ చేపట్టింది బీజేపీ. దిగువ సభలో బలం సరే. కీలక బిల్లుల క్లియరెన్స్‌కు కిరికిరిలే కుండా పెద్దల సభలో ఈసారి కమలదళం బలగం పెరుగనుందా? అంటే.. అవుననే చెబుతున్నాయి బీజేపీ శ్రేణులు.. ఇప్పటికే రాజ్యసభ ఎన్నికలపై స్పెషల్ ఫోకస్ చేసిన బీజేపీ.. ఎక్కువ స్థానాలను దక్కించుకునేందుకు వ్యూహాలను రచిస్తోంది. కాగా.. రాజ్యసభ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైంది.15 రాష్ట్రాల్లో ఖాళీ అయిన 56 రాజ్యసభ స్థానాల్లో ఎన్నికల కోసం ఫిబ్రవరి 8న నోటిఫికేషన్ రానుంది. నామినేషన్ల దాఖలుకు తుది గడువు ఫిబ్రవరి 15? నామినేషన్ల పరిశీలన ఫిబ్రవరి 16న, నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు ఫిబ్రవరి 20 .ఇక పోలింగ్ ఫిబ్రవరి 27న జరుగుతుంది.ఫలితాలు ప్రకటన కూడా అదే రోజు ఉండనుంది.

2వ పేజీలో...



## రాజ్యసభకు సత్నామ్ సింగ్

# నామినేట్

### హర్షం వ్యక్తం చేసిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ, : చండీఘడ్ యూనివర్శిటీ ఛాన్సలర్ సత్నామ్ సింగ్ సంధును రాజ్యసభ సభ్యుడిగా రాష్ట్ర పతి నామినేట్ చేశారు. సత్నామ్ సింగ్‌ను రాజ్యసభ సభ్యుడిగా నామినేట్ చేయడాన్ని స్వాగతిస్తున్నట్టుగా ఉపరాష్ట్రపతి జగదీప్ ధంకర్ సోషల్ మీడియాలో ట్వీట్ చేశారు. సంధును రాజ్యసభకు నామినేట్ చేసినందుకు సంతోషంగా ఉందన్నారు. సత్నామ్ సింగ్ ప్రఖ్యాత విద్యావేత్త, సామాజిక సేవకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకు న్నారు. అతను అట్టడుగు స్థాయి ప్రజలకు వివిధ మార్గాల్లో సేవ మార్గంలో ఉన్నారు.సత్నామ్ సింగ్ ఎప్పుడూ జాతీయ ఐక్యతను పెంపొందించారని, ఎన్నారైలతో కలిసి పని చేశారని ప్రధాని మోదీ అన్నారు. ఆయన రాజ్యసభకు నామినేట్ కావడం తాను శుభాకాంక్షలు తెలుపుతు న్నానని అన్నారు. అలాగే రాజ్యసభ కార్యకలాపాలు ఆయన అభిప్రాయాలతో సుసంపన్నం అవుతాయని విశ్వసిస్తున్నానని మోదీ అన్నారు.



# జాతిపితకు సిఎం ఘన నివాళి

### ప్రభుత్వ క్యాలెండర్ ఆవిష్కరించిన రేవంత్ రెడ్డి

హైదరాబాద్, : యదార్థవాది ప్రతినిధి, జనవరి 30: మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా జాతి ఆయనకు ఘనని వాళి అర్పించింది. మంగళవారం లంగర్‌హౌజ్ బాపూఘా ట్‌లో సిఎం రేవంత్ రెడ్డి తదితరులు గాంధీఘాట్ వద్ద పు ష్పాంజలి ఘటించారు. మహాత్ముడి సేవలను స్మరించుకు న్నారు. పలువురు ప్రముఖులు జాతిపితకు నివాళి అర్పిం చారు. ఇదిలావుంటే సచివాలయంలో సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ క్యాలెండ ర్‌నువిడుదల చేశారు. ఈకార్యక్ర మం లోమంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సిఎస్ శాంతికుమారి, హోం సెక్రటరీ జితేందర్,ప్రింటింగ్‌అండ్‌స్టేషనరీ క మిషనర్ అంజన్‌కుమార్‌లుఉన్నారు.

- పట్టుదలతో ప్రజల ముందుకు సిద్దం
- భీమిలి సభతో రెట్టించిన ఉత్సాహం
- తదుపరి సభకు సన్నాహాలు మొదలు

అమరావతి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 30: రానున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పావులు కదుపుతున్న అధికార వైసీపీ జోరు పెంచుతోంది. వచ్చే ఎన్నికల్లో విజయం సాధిం చడమే లక్ష్యంగా పెట్టుకున్న వైసీపీ వ్యూహాలను సిద్ధం చేస్తోం ది. సిద్ధం పేరుతో నిర్వహిస్తున్న ఈ సదస్సుల్లో భాగంగా వైసీపీ కేడర్‌కు సీఎం దిశా, నిర్దేశర చేస్తున్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీకి విజయం ఎంత ముఖ్యమే కేడర్‌కు సీఎం జగన్ తెలియజేస్తున్నారు.




2వ పేజీలో...

## వై నాట్ 175 లక్ష్యంతో

# జగన్



2వ పేజీలో...

## స్టాఫ్ నర్సులకు నియామక పత్రాలు

రాంచీ, : జార్ఖండ్ రాజకీయాలు రసవత్తరంగా మారాయి. భూకుంభ కోణం ఆరోపణలకు సంబంధించి మనీల్యాండరింగ్ కోణంలో సీఎం హేమంత్ సోరెన్‌ను ప్రశ్నించేందుకు ఈడీ ప్రయత్నిస్తుం డడం, ఆయన సమాధానం ఇవ్వకుండా తప్పించుకుంటున్న నేపథ్యంలో కీలక పరిణామాలు చోటుచేసు కుంటున్నాయి. హేమంత్‌ను ఈడీ అరెస్ట్ చేయవచ్చంటా ఊహాగానాలు వెలువడుతున్న వేళ సోరెన్ భార్య కల్పనా సోరెన్‌ని ముఖ్యమంత్రి చేసే యోచనలో ఉన్నారని ప్రచారం మొదలైంది. ఈ మేరకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారంటూ బీజేపీ ఎంపీ, జార్ఖండ్ నేత నిషికాంత్ దూబే కూడా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇందుకోసమే సోరెన్ సొంత పార్టీ జేఎంఎం, కాంగ్రెస్, మిత్రపక్ష ఎమ్మెల్యేలను లగేజీలు, బ్యాగులు సర్దుకొని రాంచీకి రావాలని సోరెన్ పిలిచారని ఆరోపించారు. తన వద్ద ఉన్న సమాచారం ప్రకారం కల్పనా సోరెన్‌ని ముఖ్యమంత్రి చేయాలనే ప్రతిపాదన ఉందని 'ఎక్స్' వేదికగా ఆయన పేర్కొన్నారు. జేఎంఎం, కాంగ్రెస్, ఆర్జేడీలతో కూడిన అధికార కూటమి ఎమ్మెల్యేలంతా రాంచీ చేరుకోవాలని ఆదేశాలు వెళ్లడంతో ఈ ఊహాగానాలు తెరపైకి వచ్చాయి. భూకుంభ కోణం కేసులో సీఎం హేమంత్ సోరెన్‌ను అరెస్ట్ చేయడం ఖాయమని భావిస్తున్న నేపథ్యంలో ఈ పరిణామాలు ఉత్కంఠ రేపుతున్నాయి.



2వ పేజీలో...

## జార్ఖండ్‌లో మారుతున్న

# సమీకరణాలు

### సిఎం హేమంత్ సోరేన్‌ను ప్రశ్నించేందుకు ఇడి యత్నాలు

### భార్య కల్పనా సోరేన్ తదుపరి సిఎం అంటూ బిజెపి నేత వ్యాఖ్యలు



## ఎన్నికల ముందు

2వ పేజీలో...

# పూలే గుర్తుకు వచ్చారా

- పదేళ్ల పాలనలో ఆ మహనీయుడిని మరిచారా
- కవిత డిమాండ్‌పై మంత్రి శ్రీధర్ బాబు విమర్శలు

హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి: 37వ ఆల్ ఇండియా జీఎస్ఐ ఇండోర్ గేమ్స్ ను హైదరాబాద్‌లోని వి-స్పోర్ట్స్ అకాడమీలో పద్మశ్రీ మిథాలీ రాజ్ ప్రారంభించారు. 2024 జనవరి 30-31 తేదీలలో జరుగుతున్న ఈ రెండు రోజుల ఈవెంట్‌కు రీజనల్ స్పోర్ట్స్ కౌన్సిల్ అదనపు డైరెక్టర్ జనరల్ శ్రీ సి.హెచ్ వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ జీఎస్ఐ ఇండోర్ గేమ్స్‌లో పాల్గొనడానికి పాల్గొనడా వహించడం కోసం జీఎస్ఐలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చి పాల్గొనే వారందరూ ఆరోగ్యకరమైన స్నేహపూర్వక సంబంధాన్ని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్‌లు ఎల్.పి.సింగ్ ఎస్.ఎన్. మహాపాత్రో అన్షుమన్ ఆచార్య కె.వి. మారుతి ఎం.ఎన్. ప్రవీణ్ లతో సంజయ్ చౌదరి శ్రీనివాసులు భూటియా దొర ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రియాంక కోసం కర్నాటక పట్టు

మొదటిపేజీ తరువాయి...

చిక్కమగళూరు నుంచి ఇందిరాగాంధీ విజయం సాధించగా 1999లో సోనియాగాంధీ బళ్లారి నుంచి పోటీ చేసి విజయం నమోదు చేశారు. మెదక్ నుంచి కూడా ఇందిర పోటీచేసి విజయం సాధించారు. అదే తరహాలోనే ప్రియాంకగాంధీని కూడా రాష్ట్రం నుంచి పోటీ చేయించాలని అధిష్టానం ఆలోచనగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రియాంకగాంధీ పోటీపై రెండు వారాలలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఈ క్రమంలో ప్రియాంక, సోనియాల కోసం ఈ రెండు రాష్ట్రాలు పోటీ పడుతున్నాయి. ప్రియాంకగాంధీని కర్నాటక రాష్ట్రం నుంచి పోటీ చేయించడం ద్వారా ఎక్కువ స్థానాల్లో విజయం సాధించవచ్చునని రాష్ట్ర పార్టీ నేతలు ఆలోచనగా ఉన్నట్లు సమాచారం. అందుకే సురక్షితమైన నియోజకవర్గాన్ని ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. రాష్ట్ర నేతలకు సమాచారం లేకుండానే ఢిల్లీ ముఖ్యుల పర్యవేక్షణలోని బృందాలు కొప్పళ నియోజకవర్గంలో సర్వే జరిపినట్లు తెలిసింది. ప్రియాంకగాంధీని తెలంగాణ నుంచి కూడా పోటీ చేయించాలనే డిమాండ్ ఉంది. ప్రస్తుతం దక్షిణాదిన రెండు రాష్ట్రాల్లో పటిష్టమైన కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నందున ఇక్కడి నుంచే పోటీ చేయించాలని తద్వారా ఇక్కడ ఎక్కువ ఎంపీ స్థానాలు కైవసం చేసుకోవాలని పార్టీ పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీ నాయకులు, క్రియాశీలక కార్యకర్తలు సోషల్ మీడియా వేదికగా ప్రియాంకగాంధీని ఆహ్వానిస్తున్నారు. రాష్ట్రానికి చెందిన ముఖ్యనేతలకు సమగ్ర సమాచారం లేక పోవడంతో ఈ ప్రచారంపై ఎటువంటి వ్యాఖ్యలు చేయడం లేదు. బీజేపీకి చెందిన కొప్పళ లోక్‌సభ సభ్యుడు కరడి సంగణ్ణకు సొంతపార్టీలోనే తీవ్ర వ్యతిరేకత వచ్చింది. అతడికి కాకుండా మరెవరికైనా టికెట్ ఇవ్వాలని బహిరంగంగానే నియోజకవర్గానికి చెందిన ముఖ్యులు డిమాండ్ చేస్తున్నారు. ఇటీవలే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు విజయేంద్రను కలిసిన స్థానిక ముఖ్యులు మరోసారి సంగణ్ణకు టికెట్ ఇస్తే సహకరించేది లేదని తేల్చి చెప్పినట్లు సమాచారం. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండటం, పైగా ఎన్నికలకు ముందు ప్రకటించిన ఐదు గ్యారెంటీలు అమలుచేస్తుండటంతో లోక్‌సభ ఎన్నికలలోను గెలుపు సునాయాసమని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి. కొప్పళ పరిధిలో 8 శాసనసభ నియోజకవర్గాలు ఉండగా ఆరుచోట్ల కాంగ్రెస్ విజయం సాధించగా ఒక స్థానంలో గాలి జనార్దనరెడ్డి మరోస్థానంలో బీజేపీ విజయం సాధించాయి. ప్రస్తుతం కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎక్కువ ఉన్నందున విజయం సాధ్యమనే అంచనాలతోనే ప్రియాంకగాంధీని ఆహ్వానిస్తున్నట్లు సమాచారం.

# జార్ఖండ్‌లో మారుతున్న సమీకరణాలు

మొదటిపేజీ తరువాయి...

దీంతో జార్ఖండ్ రాజకీయాల్లో తదుపరి ఎలాంటి పరిణామాలు చోటుచేసుకోబోతున్నాయనేది ఆసక్తికరంగా మారింది. ఆదివారం ఢిల్లీలో అకస్మాత్తుగా ప్రత్యక్షమైన జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ ఆ తర్వాత జాడ లేకుండాపోయారు. మనీల్యాండరింగ్ కేసులో ప్రశ్నించేందుకు ఈడీ అధికారులు సోరెన్ నివాసానికి వెళ్లగా ఆయన కనిపించకుండా పోయారు. ఆయన నివాసంలో లభించిన రూ.36 లక్షల నగదు, సోరెన్‌కు చెందిన బీఎండబ్ల్యూ కారును ఈడీ అధికారులు సీజ్ చేశారు. ఢిల్లీలోని నివాసాలు, జార్ఖండ్ భవన్‌లో కూడా సోరెన్ ఆచూకీని గుర్తించలేదు. దాదాపు 24 గంటలపాటు సోరెన్ ఆచూకీని ఈడీ అధికారులు పసిగట్టలేకపోయారు. ఢిల్లీలో విమానం ఎక్కాల్సి ఉన్నప్పటికీ ఆయన ఆచూకీని ఈడీ అధికారులు గుర్తించలేదు. దీంతో సోరెన్ పరారయ్యారంటూ బీజేపీ ఎద్దేవా చేసింది. సీఎం పరారీలో ఉన్నారంటూ రాష్ట్ర బీజేపీ చీఫ్ బాబూలాల్ మరాండీ ఒక ప్రకటన కూడా విడుదల చేశారు. సోరెన్‌కు సంబంధించి కచ్చితమైన సమాచారాన్ని అందిస్తే రూ.11,000 నగదు బహుమతి అందిస్తామని 'ఎక్స్' వేదికగా పోస్ట్ పెట్టారు. తాము ముఖ్యమంత్రితో టచ్‌లో ఉన్నామని జేఎంఎం పార్టీ నేతలు చెబుతూ వచ్చారు. మరోవైపు ఈ వ్యవహారంపై రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ఆసక్తికరంగా స్పందించారు. రాష్ట్రంలో పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తున్నానని, తన బాధ్యతను నిర్వర్తిస్తున్నానని, సరైన సమయం వచ్చినప్పుడు స్పందిస్తానని ఆయన అన్నారు. చట్టానికి ఎవరూ అతీతులు కాదని వ్యాఖ్యానించారు. అయితే రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనను విధించే దిశగా బీజేపీ కుట్రలు చేస్తోందని జేఎంఎం మిత్రపక్షమైన కాంగ్రెస్ ఆరోపించింది. ఈ ఆసక్తికర పరిణామాల మధ్య చివరిసారిగా ఆదివారం రాత్రి ఢిల్లీలో కనిపించిన హేమంత్ సోరెన్ మంగళవారం రాంచీలోని తన నివాసంలో ప్రత్యక్షమయ్యారు. ఎమ్మెల్యేల సమావేశానికి తన ఇంటి నుంచే బయలుదేరి వెళ్లారు. దీంతో జార్ఖండ్ రాజకీయాలు రసవత్తరంగా మారాయి. కాగా జార్ఖండ్‌లో భూకుంభకోణంలో ఆరోపణలపై హేమంత్ సోరెన్‌ను ప్రశ్నించేందుకు ఈడీ ప్రయత్నిస్తోంది. ఈ కేసులో ఇప్పటివరకు 14 మందిని ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు.

# స్టాఫ్ నర్సులకు నియామక పత్రాలు

## మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 30: స్టాఫ్ నర్సులకు నియామక పత్రాలు అందించే కాంగ్రెస్ ప్రభుత్వ కార్యక్రమం 'వంట అయినంక గరిటె తిప్పినట్లు' ఉందంటూ మాజీ మంత్రి హరీశ్‌రావు సెటైర్లు వేశారు. ఉద్యోగ భర్తీ ప్రక్రియను బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి చేస్తే.. తమ ప్రభుత్వ ఘనతగా నియామక పత్రాల జారీ పేరుతో కాంగ్రెస్ సర్కారు హడావుడి చేస్తుండడం దౌర్భాగ్యమన్నారు. ఫిబ్రవరి ఒకటిన గ్రూప్-1 నోటిఫికేషన్ ఇస్తామని కాంగ్రెస్ ప్రచారం చేసిందని.. దాని నుంచి విద్యార్థుల దృష్టి మరల్చేందుకు ముందు రోజున స్టాఫ్ నర్సులకు నియామక పత్రాల జారీ కార్యక్రమాన్ని హంగు ఆర్భాటంతో నిర్వహిస్తుందన్నారు. చేయని పనులకు డబ్బా కొట్టుకోవడం బదులు.. ఎన్నికల వేళ ఇచ్చిన హామీల అమలుపై శ్రద్ధ చూపాలని హరీశ్‌రావు హితవు పలికారు. తెలంగాణ వైద్యారోగ్య రంగాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థానానికి చేర్చే లక్ష్యంలో భాగంగా పెద్ద సంఖ్యలో ఆసుపత్రుల నిర్మాణంతో పాటు జిల్లాకో మెడికల్ కాలేజీ బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఈ క్రమంలో వైద్య సిబ్బంది కొరత లేకుండా ఉండేందుకు మెడికల్, నర్సింగ్, పారామెడికల్, ఫార్మాసిస్టు, ఇతర సిబ్బంది రిక్రూట్మెంట్‌కు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగా 5,204 స్టాఫ్ నర్స్‌పోస్టులకు 2022 డిసెంబర్ 30న నోటిఫికేషన్ విడుదల చేయగా.. 2023 జూన్ 22న 1,890 పోస్టులను కలుపుతూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. దీంతో మొత్తం పోస్టుల సంఖ్య 7,094కు పెరిగిందని తెలిపారు. 2023 ఆగస్టు 2న ఉద్యోగాలకు పరీక్ష నిర్వహించి, తుది ఫలితాలు విడుదల చేసే సమయానికి ఎన్నికల కోడ్ మొదలైందన్నారు. దాంతో తుది ఫలితాల విడుదలకు తాత్కాలిక ఆటంకం కలిగిందని గుర్తు చేశారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రస్థాయి కార్యక్రమం నిర్వహిస్తూ, నియామక పత్రాలు ఇచ్చే పేరిట హడావుడి చేస్తూ స్టాఫ్ నర్సు నోటిఫికేషన్ తమ ప్రభుత్వ ఘనతగా ప్రచారం చేసుకుంటున్నదని

మొదటిపేజీ తరువాయి...

విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఈ ఏడాది 2లక్షల పోస్టులను భర్తీ చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. మొదటి కేబినెట్ సమావేశంలోనే ఆమోదించి, అభ్యర్థులకు ఎలాంటి అప్లికేషన్ ఫీజు లేకుండా, ఏడాదిలోపే అన్ని ఉద్యోగాలను భర్తీ చేస్తామని, అలాగే గతంలో ప్రారంభించిన నియామకాల ప్రక్రియను వాటి షెడ్యూల్ ప్రకారం పూర్తి చేస్తామని కాంగ్రెస్ జాబ్ క్యాలెండర్ పేరిట పత్రికల్లో ప్రకటనలు విడుదల చేసిందని గుర్తు చేశారు. చెప్పినట్లుగా ఫిబ్రవరి ఒకటో తేదీన గ్రూప్-1 నోటిఫికేషన్, అలాగే ఏప్రిల్ 1న గ్రూప్-2, జూన్ 1న గ్రూప్-3,4 నియామకాలకు నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మార్చి 1న పోలీసు సహా తరహా యూనిఫాం పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హామీలను నమ్మి ఎదురుచూస్తున్న ఉద్యోగ అభ్యర్థులకు, విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. స్టాఫ్ నర్సులుగా ఎంపికై బుధవారం నియామక పత్రాలు అందుకోబోతున్న అభ్యర్థులకు హరీశ్ రావు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల మన్ననలు పొందేలా అత్యుత్తమ సేవలందించి, ఉద్యోగంలో రాణించాలని ఆకాంక్షించారు. మొత్తం 7,094 స్టాఫ్ నర్స్ పోస్టులను భర్తీ చేసే ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసిన తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు (ఓఊ౼ూఖీః)ని అభినందించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నర్సుల సేవలను గుర్తించి, వారి గౌరవాన్ని మరింత పెంచేలా వృత్తి పేరును ఉన్నతీకరించిందని హరీశ్‌రావు అన్నారు. స్టాఫ్ నర్సని నర్సింగ్ ఆఫీసర్‌గా, హెడ్ నర్సని సీనియర్ నర్సింగ్ ఆఫీసర్‌గా, హెడ్ నర్సని సీనియర్ నర్సింగ్ ఆఫీసర్‌గా, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్-2ను డిప్యూటీ నర్సింగ్ సూపరింటెండెంట్‌గా, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్-1ను చీఫ్ నర్సింగ్ ఆఫీసర్‌గా మార్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదని గుర్తు చేశారు. నర్సు పోస్టుల పేరును మా ప్రభుత్వం ప్రత్యేకంగా జీవో విడుదల చేసి ఉన్నతీకరించినప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా స్టాఫ్ నర్సులుగా పరిగణించడం శోచనీయమని హరీశ్‌రావు అన్నారు.

చోట్ల కూడా వరుస సభలు నిర్వహించేందుకు అనుగుణంగా వైసీపీ నాయకత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి మూడో తేదీన ఏలూరులో సిద్ధం పేరుతో మరో సభను ఏర్పాటు చేయబోతోంది. ఈ సభను కూడా సుమారు మూడు లక్షల మందితో నిర్వహించనున్నట్టు వైసీపీ నాయకులు చెబుతున్నారు. ఈ సభకు ఉమ్మడి ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాలకు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో నిర్వహించనున్నారు. ఈ మేరకు వైసీపీ నాయకులు మిథున్ రెడ్డి, ఎమ్మెల్యేలు అబ్బయ్య చౌదరి, ఆళ్ల నానీ, ఇతర నాయకులు సభకు సంబంధించిన ఏర్పాట్లపై సమావేశాన్ని నిర్వహించి ముఖ్య నాయకులకు దిశా, నిర్ధేశర చేశారు. ఉమ్మడి ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాకు సంబంధించి ఏలూరులో నిర్వహిస్తున్న సభకు కేడర్‌ను భారీగా తీసుకువచ్చేలా ఆ పార్టీ ముఖ్య నాయకులు క్షేత్రస్థాయిలో పని చేసే నాయకులు, కార్యకర్తలకు సూచిస్తున్నారు. ఊష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో 175 నియోజకవర్గాల్లో విజయం సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్న వైసీపీ అందుకు తీవ్ర కసరత్తు చేస్తోంది. ఇప్పటికే అభ్యర్థుల మార్పులతోపాటు పలు సర్వేలు నిర్వహిస్తోంది. గెలుపు గుర్రాలను బరిలోకి దించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో సిద్ధం పేరుతో సభలు నిర్వహిస్తోంది. మరోవైపు జోన్ల వారీగా ఉన్న పార్టీ ఇన్‌చార్జ్‌లు, ముఖ్య నాయకులతో సమీక్షలను సీఎం నిర్వహిస్తున్నారు. ఇంకోవైపు పెండింగ్‌లో ఉన్న స్థానాల్లో అభ్యర్థులను ఖరారు చేసే పనిని వేగవంతం చేస్తున్నారు. టార్గెట్ 175 దిశగా వైపుగా వైసీపీ వెళుతోంది. ఇందుకోసం అనేక నియోజకవర్గాల్లో అభ్యర్థులను మార్చేస్తున్నారు. కొత్తవారిని తెరపైకి తెస్తున్నారు. కొందరికి టిక్కెట్లు నిరాకరిస్తున్నారు. కొందరిని ఎంపిలుగా నిలబెడుతున్నారు. ఈ క్రమంలో కొందరు పార్టీని వీడివెళుతున్నా పట్టించుకోవడం లేదు.

# నేటినుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

మొదటిపేజీ తరువాయి...

సార్వత్రిక ఎన్నికల తర్వాత కొత్త ప్రభుత్వం 2024-25 ఏడాదికి జూన్‌లో పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశ పెడతారు. ఈ క్రమంలో కొత్త పథకాలు లేదా విధానాలు ప్రకటించే అవకాశం ఉండకపోవచ్చు. ఆర్థికమంత్రిగా వరసగా ఆరోసారి నిర్మలా సీతారామన్ బడ్జెట్ సమర్పిస్తున్నారు. ఐదు సార్లు పూర్తిస్థాయి బడ్జెట్ సమర్పించారు. ఈ సారి ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రతిపాదిస్తారు. వరసగా ఆరోసారి బడ్జెట్ సమర్పించిన మహిళ నేతగా నిర్మలా సీతారామన్ రికార్డు సృష్టించారు. మాజీ ప్రధానమంత్రి మొరార్జీ దేశాయ్ అత్యధికంగా పది సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఆ తర్వాత స్థానంలో నిర్మలా సీతారామన్ నిలుస్తారు. అరుణ్ జైట్లీ, పి చిదంబరం, యశ్వంత్ సిన్హా, మన్మోహన్ సింగ్ ఐదు సార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టారు. మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఇందిరా తర్వాత బడ్జెట్ ప్రతిపాదించిన మహిళా నేతగా నిర్మలా సీతారామన్ నిలిచారు. 2014లో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కొలువుదీరింది. అరుణ్ జైట్లీ కేంద్ర ఆర్థిక మంత్రిగా పనిచేశారు. 2014-15, 2015-16, 2016-2017, 2017-2018, 2018-2019 ఐదుసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టారు. జైట్లీ అనారోగ్యానికి గురికావడంతో 2019-2020 మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం పీయూష్ గోయల్‌కు వచ్చింది. 2019లో మోదీ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వచ్చింది. జైట్లీ సూచనలతో నిర్మలా సీతారామన్‌కు ప్రధాని మోదీ ఆర్థిక శాఖ బాధ్యతలను ఇచ్చినట్టు తెలుస్తోంది. అలా వరసగాబడ్జెట్ ప్రవేశ పెట్టే అవకాశం వచ్చింది. రెండో అత్యధిక బడ్జెట్ ప్రవేశపెట్టిన నేతగా రికార్డు సృష్టించారు. తన బడ్జెట్‌లో సంస్కరణలకే నిర్మలా సీతారామన్ ప్రాధాన్యం ఇచ్చారు. సూట్ కేసులా కాకుండా రాజముద్ర ఉన్న ఎరుపు రంగు వస్త్రంలో బడ్జెట్ ప్రతులను తీసుకొచ్చే సంప్రదాయానికి నిర్మలా సీతారామన్ శ్రీకారం చుట్టారు. ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధిని 50 శాతం పెంచే అవకాశం ఉంది. కిసాన్ సన్మాన్ పథకం ద్వారా భూమి ఉన్న రైతులకు ఏడాదికి రూ.6 వేల పంట సాయాని మూడు విడతలుగా అందిస్తున్నారు. ఇప్పుడు దానిని రూ.9 వేలకు పెంచే అవకాశం ఉంది. దీంతో ప్రభుత్వంపై రూ.12 వేల కోట్ల భారం పడనుంది. ప్రస్తుత సమావేశాల్లో 19 బిల్లులు ఆమోదించే అవకాశం ఉంది. ఇన్‌కమ్ ట్యాక్స్ తదితర విషయాల్లో పాతపద్దతినే అవలంబించే ఛాన్స్ ఉంది.

# ఎన్నికల ముందు పూలే గుర్తుకు వచ్చారా

మొదటిపేజీ తరువాయి...

హైదరాబాద్, : యదార్థవాది ప్రతినిధి, జనవరి 30: తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలో మహనీయులు జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేస్తున్న రాజకీయ డిమాండ్‌పై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. పదేళ్లుగా లేని విషయం ఇప్పుడే ..అధికారం పోగానే గుర్తుకు వచ్చిందా అని మండిపడుతున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఇప్పటికే కవితకు ఘాటుగా సమాధానం ఇచ్చారు. ఈ అంశంపై ఇటీవల స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను కలిసి కవిత వినతిపత్రం కూడా అందజేశారు. అయితే కవిత ప్రతిపాదనపై కాంగ్రెస్ నేతలు ధ్వజమెత్తుతున్నారు. జ్యోతిరావు పూలే విగ్రహం పెట్టాలని ఇప్పుడు గుర్తొచ్చిందా?.. పదేళ్లు మీ ప్రభుత్వంలో ఉండి ఏం చేశారంటూ హస్తం నేతలు మండిపడుతున్నారు.

తాజాగా ఇదే అంశంపై మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. కవితపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీలో జ్యోతిబాపూలే విగ్రహం ఏర్పాటు విషయం 10 ఏళ్ల వాళ్ల ప్రభుత్వంలో కవితకు ఎందుకు గుర్తుకు రాలేదని ప్రశ్నించారు. అప్పుడు ఎవరు అడ్డుకున్నారో ప్రజలకు స్పష్టం చేయాలన్నారు. అప్పటి సీఎం అడ్డుకున్నారా లేక స్పీకర్ అడ్డుకున్నారా అనేది స్పష్టం చేయాలన్నారు. జ్యోతిబాపూలే జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించిందే కాంగ్రెస్ అని చెప్పుకొచ్చారు. మహనీయులను స్మరించుకోవడంలో కాంగ్రెస్‌కు ఎవరూ ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు. పార్లమెంట్ ఎన్నికలు వస్తున్నాయనే ఆలోచనతో రాజకీయంగా లబ్ది పొందేందుకే జ్యోతిబాపూలే అంశం తెరపైకి తీసుకువచ్చారని మండిపడ్డారు. అసెంబ్లీ పరిసరాలు పూర్తిగా స్పీకర్, మండలి చైర్మన్ అధీనంలోనే ఉంటాయన్నారు. మండలి చైర్మన్ వారి పార్టీ మనిషే కదా అని అన్నారు. గవర్నర్ తీసుకునే నిర్ణయాలను వక్రభాష్యం పలకడం కేటీఆర్‌కు సమంజసం కాదన్నారు. ఎమ్మెల్సీల అంశం కోర్టులో కేసు నడుస్తోందని తెలిపారు. న్యాయస్థానానికి కూడా వక్రభాష్యం పలుకుతారా అని నిలదీశారు. అసెంబ్లీ సమావేశాలు ఎప్పుడు అనేది కేబినెట్‌లో చర్చించి ప్రకటిస్తామని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు.

# రాజ్యసభ పై కమలం గురి..

మొదటిపేజీ తరువాయి...




ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను ప్రకటించింది. తెలుగు రాష్ట్రాల నుంచి 6 స్థానాలు కాళీ అవుతుండగా ఏపీలో మూడు, తెలంగాణలో మూడు సీట్లు భర్తీ కానున్నాయి. లోక్‌సభ ఎన్నికల్లో హ్యాట్రిక్ టార్గెట్‌గా బీజేపీ వ్యూహాలకు పదను పెడుతోంది. ఎట్ ద సేమ్ కీలక బిల్లుల క్లియరెన్స్ కోసం పెద్దల సభలో బలం పెంచుకోవడంపై కూడా ఫోకస్ పెట్టింది బీజేపీ. రాజ్యసభలో బలగం పెరిగితే పెండింగ్ బిల్లుల ఆమోదానికి లైన్ క్లియర్ అవుతుంది కాబట్టీ బలం పెంచుకునేలా వ్యూహ రచన చేస్తోంది. ప్రస్తుతం రాజ్యసభలో బీజేపీ సభ్యుల సంఖ్య 93. ఎన్‌డీఏ కూటమి ప్రకారం చేస్తే 114 మంది సభ్యులున్నారు. అసెంబ్లీ కోటాలో జరగున్న రాజ్యసభ ఎంపీ ఎన్నికల్లో బీజేపీ బలం కొంత పెరగనుంది. ఇటీవల జరిగిన 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్‌గఢ్‌లో బంపర్ విక్టరీ సాధించింది. మధ్యప్రదేశ్‌లో 4 రాజ్యసభ స్థానాలకు ఎన్నిక జరగబోతుంది. నాలుగుకు నాలుగు బీజేపీ ఖాతాలో చేరే అవకాశం మెండుగా వుంది. ఇక చత్తీస్ గఢ్‌లో ఒక స్థానం బీజేపీ కైవసం కానుంది. రాజస్థాన్‌లో గతంలో బీజేపీకి ఒకే ఒక రాజ్యసభ స్థానం ఉంది. ఇప్పుడు ఎన్నికలు జరగుబోయే మూడు స్థానాల్లో బీజేపీ రెండింటిని గెలుచుకునే చాన్స్ ఉంది. ఈ లెక్కన బీజేపీ ఖాతాలో మరో ఆరు రాజ్యసభ స్థానాలు చేరే అవకాశం వుంది. జేడీయూ జత కలిసింది కాబట్టీ ఎన్‌డీయేకు బీహార్ నుంచి మరో రెండు స్థానాలు యాడ్ అయ్యే అవకాశం ఉంది.

# అమెరికాలో భారతీయ విద్యార్థుల వరుస హత్యలు..!

మొదటిపేజీ తరువాయి...

అమెరికా : అమెరికాలో భారతీయుల విద్యార్థుల వరుస హత్యలు కలకలం రేపుతున్నాయి. జార్జియాలోని లిథోనియా నగరంలో 25 ఏళ్ల భారతీయ విద్యార్థి వివేక్ సైనీ దారుణ హత్యకు గురైన విషయం మరవకముందే.. మరో విద్యార్థి నీల్ ఆచార్య మృతి చెందినట్లు మంగళవారం అధికారులు తెలిపారు. ఈ ఘటనపై అక్కడి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జాన్ మార్టిన్సన్ హానర్స్ కాలేజీలో కంప్యూటర్ సైన్స్, డేటా సైన్స్‌లో మాస్టర్స్‌చేస్తున్న ఆచార్య ఆదివారం నుంచి కనిపించకుండా పోయాడు. అయితే క్యాంపస్ నుంచి అదృశ్యమైన ఆచార్య మృతి చెందినట్లు పోలీసులు ధృవీకరించారు. క్యాంపస్‌లోని మారిస్ జే జుకర్రో లాబొరేటరీస్ సమీపంలో ఆచార్య మృతదేహం లభ్యమైనట్లు తెలిపారు. మృతదేహం వద్దనున్న ఐడీ ఆధారంగా అతన్ని గుర్తించినట్లు చెప్పారు. పర్డ్యూ యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ విభాగం అధిపతి క్రిస్ క్లిఫ్టన్ కూడా నీల్ ఆచార్య మరణాన్ని ధృవీకరించారు. అయితే నీల్ ఆచార్యను ఎవరో హత్య చేసి ఉంటారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై పోలీసులు విచారణ చేస్తున్నారు.

బడ్జెట్ లో అనేక సంస్కరణలు తీసుకొచ్చి దేశాన్ని అభివృద్ధి పథంవైపు నడిపేలా అప్పటి ఆర్థిక మంత్రులు ప్రణాళికలు రచించారు. ఆర్థిక సంక్షోభాన్ని తట్టుకుని నిలబడేలా.. దేశం వృద్ధి వైపు పరుగులు తీసేలా పలువురు విత్త మంత్రులు చేసిన కృషి అభినందనీయం. మరి అప్పటి నుంచి ఇప్పటి వరకూ భారతదేశ పద్దు ముఖచిత్రంలో కొన్ని కీలక ఘట్టాలను ఓసారి చూస్తే.. 1947 – 48 ఆర్థిక ఏడాదికి సంబంధించి భారత ఆర్థిక మంత్రి ఆర్.కే.షణ్ముఖం చెట్టి 1947, నవంబర్ 26న దేశ తొలి బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. బడ్జెట్ కింద రూ.197.39 కోట్లు కేటాయించగా.. ఇందులో దాదాపు రూ.92.74 కోట్లు అంటే సుమారు 46 శాతం రక్షణ సేవల కోసం కేటాయించబడింది. 1948లో తొలిసారిగా ఆర్థిక మంత్రి 'మధ్యంతర బడ్జెట్' అనే పదాన్ని ఉపయోగించారు. దీంతో తర్వాత ఇదే ఆనవాయితీగా.. మధ్యంతర బడ్జెట్ అనే ప్రక్రియ కొనసాగింది. 1949 –50లో భారత ఆర్థిక మంత్రి డాక్టర్ జాన్ మత్తై బడ్జెట్ సమర్పించగా.. ఈ బడ్జెట్ లో ప్రభుత్వం క్యాపిటల్ గెయిన్ ట్యాక్స్ రద్దు చేసింది. అయితే, ఇది తర్వాత 1956 – 57 బడ్జెట్ సమయంలో పునరుద్ధరించారు. ప్రధానమంత్రి నేతృత్వంలోని ప్రణాళికా సంఘం ఏర్పాటును కేంద్ర ప్రభుత్వం అధికారికంగా 1950 –51 బడ్జెట్ లో ప్రకటించింది. దేశ అభివృద్ధికి అవసరమైన కార్యక్రమాలను ఈ ప్రణాళికా సంఘం రూపొందించింది. ఇక 1951–52 ఏడాది బడ్జెట్ ను కేంద్ర ఆర్థిక మంత్రి చింతామన్ ద్వారకానాథ్ దేశ్ ముఖ్ సమర్పించారు. ఈ బడ్జెట్ లో మొత్తం ఆదాయం అంచనా రూ.369.89 కోట్లుగా ఉండగా.. వ్యయం రూ.375.43 కోట్లు ఉంది. రూ.5.54 కోట్ల లోటును మిగిల్చింది. ఆ తర్వాత ఏడాది కూడా బడ్జెట్ లోటు రూ.75.6 కోట్లుగా అంచనా వేయబడింది. ఆ తర్వాత ఏడాది బడ్జెట్ లో వ్యక్తిగత పన్ను చెల్లింపుదారుల కనీస ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని మునుపటి రూ.3,600 నుంచి రూ.4,200 (సుమారు 17 శాతం) వరకు పెంచారు. 1955–56 ఏడాదికి ద్వారకానాథ్ దేశ్ ముఖ్ సమర్పించిన బడ్జెట్ లో వివాహం అయిన వారికి, వివాహం కాని వ్యక్తులకు వేర్వేరుగా పన్ను మినహాయింపు పరిమితులను ప్రతిపాదించారు. పెళ్లైన జంటలకు రూ.2,000, పెళ్లి కాని వ్యక్తులకు రూ.1,000 పరిమితిని కొనసాగించారు. ఆ తర్వాత ఏడాది మొత్తం బడ్జెట్ రూ.545.43 కోట్లు ప్రతిపాదించగా.. రక్షణ సేవలకు రూ.203.97 కోట్లు, సివిల్ హెడ్ లకు రూ.341.46 కోట్లు కేటాయించారు. ఈ బడ్జెట్ ను ఇంగ్లీష్ తో పాటు హిందీలోనూ ముద్రించారు. 1957 – 58లో భారత ఆర్థిక మంత్రి టి.టి.కృష్ణమాచారి కేంద్ర బడ్జెట్ ప్రకటించగా.. కొత్తగా వెల్త్ ట్యాక్స్ ఆవిష్కరించింది. ఇది ఓ కొత్త పన్నుల ప్రత్యక్ష విధానంగా కొనసాగింది. 1958 – 59లో కేంద్ర బడ్జెట్ ను ప్రధాన మంత్రి, ఆర్థిక మంత్రి అయిన జవహర్ లాల్ నెహ్రూ సమర్పించారు. స్వతంత్ర భారత చరిత్రలో తొలిసారిగా ఓ ప్రధాని బడ్జెట్ ప్రవేశపెట్టారు. అప్పుడు ప్రధాని బడ్జెట్ సమర్పించే బాధ్యతలు నిర్వర్తించాలని నిర్ణయించుకున్నారు. ఈ బడ్జెట్ లోనే గిఫ్ట్ ట్యాక్స్ అనే కొత్త పన్ను విధానాన్ని ప్రవేశ పెట్టారు. అటు తర్వాత 1960 – 61లో భారత ఆర్థిక మంత్రి మొరార్జీ ఆర్.దేశాయ్ బడ్జెట్ సమర్పించగా ఇందులో జూంతో దిగుమతి ఒప్పందం అయిన 'ఖఒ480' కోసం ప్రభుత్వం అంచనాలను విడుదల చేసింది. 1959లో సంతకం చేసిన ఈ ఒప్పందం ప్రకారం, ఆ సమయంలో రూ.122 కోట్ల విలువైన ఆహార ధాన్యాలు, ఇతర వ్యవసాయ ఉత్పత్తులను దిగుమతి చేసుకోవడానికి జూ ప్రభుత్వంతో కలిసి పని చేయడానికి భారత ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. 1965–66 ఏడాదికి కేంద్ర బడ్జెట్ ను భారత ఆర్థిక మంత్రి టి.టి.కృష్ణమాచారి సమర్పించారు. ఈ బడ్జెట్ లో నల్లధనంపై వ్యతిరేకంగా తొలి అడుగు పడింది. ప్రభుత్వం లెక్కల్లో లేని సంపద కోసం స్వచ్ఛంద వెల్లడి పథకాన్ని ఇందులో ప్రారంభించింది. దేశంలో నల్లధనం, పన్ను ఎగవేత వంటి వాటిని ఎదుర్కోవడానికి భారత ప్రభుత్వం చేసిన మొదటి ప్రయత్నం ఇదే. ఆ తర్వాతి సంవత్సరాల్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ ల్లో 'స్పౌజ్ అలవెన్స్' అనే విధానం రద్దు, కొత్త పారిశ్రామిక సంస్థలు, నౌకలకు పన్ను సెలవు రాయితీని పొడిగిస్తూ ఆర్థిక మంత్రులు నిర్ణయం తీసుకున్నారు. 1973–74లో బడ్జెట్ ను భారత ఆర్థిక మంత్రి యశ్వంతరావు చవాన్ సమర్పించారు. ఈ ఏడాది ఆర్థిక లోటు రూ.550 కోట్లుగా ఉండగా.. ఈ బడ్జెట్ ను 'బ్లాక్ బడ్జెట్' అని పిలుస్తారు. భారతదేశం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న సమయం అది. ఆ తర్వాత ఏడాది దేశ ఆదాయపు పన్ను వ్యవస్థ పునర్నిర్మాణానికి వేదికను సుగమం చేయాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఫలితంగా, గరిష్ట ఉపాంత ఆదాయపు పన్ను రేటును 97.75 శాతం నుంచి 75 శాతానికి తగ్గించాలని ప్రభుత్వం నిర్ణయించింది. 2023–24లో నిర్మలమ్మ ప్రవేశపెట్టిన బడ్జెట్ లో 'అమృత్ కాల్' వృద్ధిపై దృష్టి సారించారు. 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చే లక్ష్యంతో ఈ బడ్జెట్ లో పలు అంశాలను పొందుపరిచారు. ఈ బడ్జెట్ కు 'అభివృద్ధికి సప్తబు?షి', లేదా 'అభివృద్ధికి ఏడు స్తంభాలు' అనే పేరు పెట్టారు. అందులో సమ్మిళిత వృద్ధి, అభివృద్ధిలో చివరి మైలుకు చేరుకోవడం, మౌలిక సదుపాయాల పెట్టుబడి, హరిత వృద్ధి, యువశక్తి, పూర్తి స్థాయిలో సామర్థ్యాలను వాడుకోవడం వంటి వాటిని సూచిస్తుంది. అలాగే, ఈ బడ్జెట్ లో భారతీయ రైల్వేలకు రికార్డు స్థాయిలో రూ.2.4 ట్రిలియన్ల బడ్జెట్ కేటాయింపులు చేశారు. మరి, 2024 – 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మధ్యంతర బడ్జెట్ ను నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న ఉదయం 11 గంటలకు పార్లమెంట్ లో ప్రవేశపెట్టనున్నారు. మరి ఈసారి ఎవరికి వరాలిస్తారో.? ఎవరికి కోతలు పెడతారో.? అనే దానిపై అందరిలోనూ ఆసక్తి నెలకొంది.

పెట్టుకున్న టీడీపీ, జనసేన పార్టీలు వచ్చే ఎన్నికల్లో కూటమిగా పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నాయి. ఈ రెండు పార్టీలతోపాటు బీజేపీని కూడా కూటమిలో చేర్చుకునేందుకు తీవ్ర స్థాయిలో ప్రయత్నాలు సాగుతున్నాయి. అన్ని సవ్యంగా సాగితే మరో రెండు వారాల్లో కూటమిపై స్పష్టత వస్తుంది. బీజేపీని కూటమిలో చేర్చే విషయంపై తుది చర్చలు జరిపేందుకు జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఢిల్లీ పర్యటనకు సిద్ధమవుతున్నారు. ఈ వెంటనే తెలుగుదేశం పార్టీ అధినేత కూడా ఢిల్లీకి వెళతారని రాజకీయవర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. ఇదంతా ఒకపక్క జరుగుతుండగా.. మరోపక్క సీట్ల పంపకాలపై కూటమిలో జగడం తప్పేలా లేదన్న ప్రచారమూ సాగుతోంది. తాజాగా చోటు చేసుకున్న రాజకీయ పరిణామాలు దీన్ని సమర్థించేలా ఉన్నాయి. చంద్రబాబు పొత్తు ధర్మాన్ని విస్మరించి రెండు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించడాన్ని సీరియస్‌గా తీసుకున్న జనసేన అధినేత పవన్ కల్యాణ్.. తాను కూడా రెండు సీట్లలో జనసేన అభ్యర్థులను ప్రకటించారు. ఈ వ్యవహారం ఒక్కసారిగా ఇరు పార్టీల నేతల్లో ఆందోళనకు కారణమైంది. తాజా పరిస్థితులు నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లో సీట్ల పంపకాలు కూటమిలో జగడానికి కారణమయ్యే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషణలు ఉన్నాయి. ఈ రెండు పార్టీల సీట్ల సర్దుబాటు వ్యవహారం ఇంకా కొలిక్కి రాలేదు. జనసేనకు ఇన్ని సీట్లే ఇస్తారంటూ ఒక వర్గం నుంచి ప్రచారం జరుగుతుండగా, కాదు ఇన్ని సీట్లు ఇస్తారంటూ మరోవైపు ప్రచారం

నమ్మకంతో పని చేస్తున్నారు. సీట్ల పంపకాల ప్రక్రియ పూర్తయి అక్కడ అభ్యర్థులను ప్రకటిస్తే మిగిలిన వారంతా ఎలా స్పందిస్తారన్నది ఇప్పుడు ఇరు పార్టీల అగ్రనాయకులను ఆందోళనకు గురి చేస్తోంది. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌పై ఎంత అభిమానం ఉన్నా.. సీట్లు రాని మరుక్షణం వారంతా తీవ్ర స్థాయిలో స్పందించే అవకాశం ఉంది. ఎన్నికలు ముందు సదరు నాయకులు స్పందించే తీరు ఇరు పార్టీలకు ఇబ్బందిగా పరిణమించే చాన్స్ ఉందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. వీటిని ఎంత వరకు ఇరు పార్టీల నాయకులు అడ్డుకట్ట వేయగలుగుతారన్నది చూడాల్సి ఉంది. ఒక పక్క వైసీపీ దశలు వారీగా అభ్యర్థులను ప్రకటిస్తూ ఎన్నికలకు లైన్ క్లియర్ చేసుకుంటూ ముందుకు సాగుతోంది. టీడీపీ, జనసేన మాత్రం ఇప్పటి వరకు ఒక్క జాబితాను కూడా విడుదల చేయలేదు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యరర్థులపై ఒక స్పష్టతను ఇస్తే వారంతా పని చేసుకునేందుకు అవకాశముంటుంది. ఆలస్యం చేయడం వల్ల పార్టీకి ఇబ్బందిగా మారుతుంది. ఇదే విషయాన్ని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత జేసీ దివాకర్ రెడ్డి వెల్లడించారు. ఇప్పటికైనా చంద్రబాబు సీట్లు ప్రకటించాలని కోరారు. జేసీ ప్రభాకర్‌రెడ్డి బయటకు చెప్పారు.. మిగిలిన నాయకులు ఆ విషయాన్ని చెప్పలేకపోయారు గానీ.. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల నాయకులు అభిప్రాయం ఇలానే ఉంది. ఆలస్యం చేసే కొద్దీ పార్టీకి నష్టమే తప్పా లాభం ఉండదని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఇరు పార్టీలు సీట్ల పంపకాల పై ఒక నిర్ణయానికి వచ్చి అభ్యర్థులను ప్రకటించాలని కోరుతున్నారు.

జీతంతో వారికి ఇల్లు కట్టించి అతని యొక్క కూతురు చదువు బాధ్యతను తనే తీసుకుంటానని మరియు వారికి ఎటువంటి అపద వచ్చినా మీ యొక్క పెద్ద కొడుకు లా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది . ఎల్లప్పుడూ ఇలా సహాయ సహకారాలు అందజేస్తున్నటువంటి ఎమ్మెల్యే మదన్మోహన్ కు మేడిపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు అక్బర్ , గండివెట్ వాస్తవ్యులైన గుండెల ప్రవీణ్ , వెంకటాపూర్ అధ్యక్షులు రాథోడ్ దేవి సింగ్ , ఎక్స్ సర్పంచ్ మురళి , మోహన్ యాదవ్ , రాజమల్లు , బన్సీలాల్ మరియు గ్రామస్తులు కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఆందోళనలతో ప్రభుత్వ వ్యతిరేకత

## ప్రజల సమస్యలపై నిర్లక్ష్య వైఖరి

### ఎన్నికల్లో ప్రభావం చూపనున్న కార్మిక సంఘాలు

**విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 30:** ఎపిలో ఇటీవలి వరుస ఆందోళనలు అధికార వైసిపిపై తీవ్ర వ్యతిరేకతను చాటాయి. ఈ ప్రభుత్వం తమను పట్టించుకోదన్న వైఖరిలో పలు రంగాలు ఉన్నాయి. మరింత మెరుగైన వేతనాలు, ప్రయోజనాలు కావాలని వివిధ విభాగాలకు చెందిన వేలాదిమంది కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. అనేక సంఘాలు ఇప్పటికే నిరసనలకు దిగడమో లేదా ఎన్నికల్లోగా ఆందోళనలు చేపట్టడానికి ప్రణాళికలు రూపొందించడమో చేస్తున్నాయి. వారి డిమాండ్లను పరిశీలిస్తామని ప్రభుత్వం హామీ ఇవ్వడంతో వారిలో కొంతమంది మాత్రమే తాత్కాలికంగా తమ ఆందోళనలను అపారు.

అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు సైతం ప్రభుత్వంతో కొంత కాలంగా పోరాడు తున్నారు. ఎస్మాను ప్రయోగించడం ద్వారా ఆందోళనలను అణగదొక్కేందుకు ప్రభుత్వం ప్రయత్నించింది. కానీ అంగన్‌వాడీలు తమ పట్టును ఏమాత్రమూ సడలించ లేదు. ఆందోళన విరమించలేదు. తమ డిమాండ్లన్నింటికీ ప్రభుత్వం ఆమోదించేవరకు సమ్మె కొనసాగి తీరుతుందని స్పష్టం చేశారు. న్యాయమైన తమ డిమాండ్ల పట్ల ప్రభుత్వం దీర్ఘకాలంగా ఉదాసీనంగా వ్యవహరించడంపై ఉపాధ్యాయ సంఘాల నేతలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. దశలవారీగా నిరసనలు చేపట్టేందుకు ఎ.పి యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ సమాయత్తమవుతోంది. విజయవాడలో ఫిబ్రవరి మొదటి వారంలో మహాధర్నాతో ముగించాలని భావిస్తోంది. రూ.18 వేల కోట్ల మేరకు వివిధ పద్దుల కింద పెండింగ్ వున్న తమ బకాయిలు, ఎరియర్లను తక్షణమే చెల్లించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. పారా మెడికల్ సిబ్బంది, 104, 108 అంబులెన్స్ సర్వీసుల్లో పని చేస్తున్న ఇతర ఉద్యోగులు జనవరి 23 నుండి ప్రతిపాదిత సమ్మెకు ఆరోగ్య శాఖకు నోటీసు ఇచ్చారు. ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు వేతనాలు, ఇతర ప్రోత్సాహకాలను పెంచాలని వారు కోరుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ఔట్‌సోర్స్‌డ్ సర్వీసెస్ కార్పొరేషన్‌లో తమని భాగం చేసినట్లైతే ఇవన్నీ తమకు వస్తాయని వారు పేర్కొంటున్నారు.

మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి స్పెషల్ చీఫ్ సెక్రటరీ వై.శ్రీలక్ష్మితో చర్చలకు తమ నేతలను ఆహ్వానించడంతో రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్న ఔట్‌సోర్సింగ్ మున్సిపల్ వర్కర్లు తాత్కాలికంగా సమ్మె విరమించారు. దాదాపు 55,400 మంది అక్రిడేటెడ్ సామాజిక ఆరోగ్య కార్యకర్తలు కూడా విధులకు దూరంగా వున్నారు. తమకు నెలకు రూ.26 వేలు కనీస వేతనంగా ఇవ్వాలని వారు పట్టుబడుతున్నారు. మున్సిపల్ పాఠశాలలను విద్యా శాఖ పర్యవేక్షణ కిందకు తీసుకువస్తూ జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులపై మున్సిపల్ టీచర్లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ డిమాండ్లలో కొన్నింటిని అమలు చేయడానికి ప్రభుత్వం అంగీకరించడంతో సమగ్ర శిక్షా పథకానికి చెందిన కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు 22 రోజుల నుండి చేస్తున్న సమ్మెను ఇటీవలే విరమించారు. మధ్యాహ్న భోజన కార్మికులు, విద్యుత్ శాఖ ఉద్యోగులు, నిర్మాణ కార్మికులు, గ్రామ రెవిన్యూ అసిస్టెంట్లు, గ్రామీణాభివృద్ధి విభాగానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్లు వీరందరిదీ ఒకటే ఫిర్యాదు. ద్రవ్యోల్బణం నెలకొన్నప్పటికీ తమ ఆదాయాలు అస్సలు పెరగడం లేదని వాపోతున్నారు. 2019 ఎన్నికల సమయంలో పాదయాత్ర సందర్భంగా వేతనాలు పెంచుతానని, మరింత మెరుగైన పని పరిస్థితులు కల్పిస్తానని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అనాడు హామీ ఇచ్చారని, కానీ నేడు వాటన్నింటినీ గాలికి వదిలేశారని, మాట నిలబెట్టుకోలేదని వారు విమర్శిస్తున్నారు. తమ ఆందోళనలు, డిమాండ్ల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుతో ఆందోళన చేస్తున్న సంఘాలు తీవ్ర ఆగ్రహంతో వున్నాయి. సమ్మెల పట్ల ప్రభుత్వం తీసుకున్న కఠిన వైఖరితో సమస్య ఇంకా ముదిరిందని అత్యధికులు అభిప్రాయ పడుతున్నారు. వేతనాలు పెంచినట్లైతే వాటిని ప్రస్తుత బడ్జెట్లలోనే చెల్లించాల్సిన అవసరం వుంది.

అందుకే పరిష్కారాలను కనుగొనడంలో జాప్యం జరుగుతోందనేది వాస్తవం. ఇదిలావుండగా, ఈ వైఫల్యాలన్నింటికీ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకోవడానికి ఈ నిరసనలు, సమ్మెలు, ఆందోళనలన్నీ కూడా ప్రతిపక్షాలకు ఒక అవకాశాన్ని ఇచ్చాయి. తెలుగుదేశం–జనసేన కూటమి, బిజెపి, కాంగ్రెస్‌లు అన్నీ కూడా జగన్మోహన్ రెడ్డిపై దాడి చేస్తున్నాయి.

## ఎమ్మెల్యే మదన్మోహన్ ఆపద్బాంధవుడు

### ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు

**గాంధారి యదార్థవాది ప్రతినిధి, జనవరి 30:** ఎల్లారెడ్డి నియోజకవర్గం గాంధారి మండలంలోని సర్వాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇటీవల మరణించడం జరిగింది . ఈ విషయం తెలుసుకు న్న ఎమ్మెల్యే మదన్మోహన్ పరామర్శ కొరకై వారి ఇంటికి రావడం జరిగింది . వారి కుటుంబీకులతో మీకు అండగా నేనున్నానంటూ ధైర్యాన్ని ఇవ్వడం ఇచ్చారు . అదేవిధంగా ఎన్నికల సమయంలో ఇచ్చినటువంటి హామీని తన మొదటి జీతం ఎవరైతే బడుగు బలహీన వర్గాలతో కూడి ఇప్పటివరకు ఇల్లు లేకుండా ఉన్నటువంటి వారికి ఇస్తానన్న హామీని తన యొక్క మొదటి నెల జీతంతో వారికి ఇల్లు కట్టించి అతని యొక్క కూతురు చదువు బాధ్యతను తనే తీసుకుంటానని మరియు వారికి ఎటువంటి అపద వచ్చినా మీ యొక్క పెద్ద కొడుకు లా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది . ఎల్లప్పుడూ ఇలా సహాయ సహకారాలు అందజేస్తున్నటువంటి ఎమ్మెల్యే మదన్మోహన్ కు మేడిపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు అక్బర్ , గండివెట్ వాస్తవ్యులైన గుండెల ప్రవీణ్ , వెంకటాపూర్ అధ్యక్షులు రాథోడ్ దేవి సింగ్ , ఎక్స్ సర్పంచ్ మురళి , మోహన్ యాదవ్ , రాజమల్లు , బన్సీలాల్ మరియు గ్రామస్తులు కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.



## సాక్షి మీడియా తనది కాదంటే ఎలా?

## జగన్ తీరుపై మండిపడ్డ టిడిపి నేత ఆనం

**నెల్లూరు, యదార్థవాది ప్రతినిధి, జనవరి 30:** సాక్షి మీడియా తనది కాదంటూ సీఎం జగన్నాటకాలు ఆడుతున్నారని తెదేపా అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణారెడ్డి ఆరోపించారు. అసలు సాక్షి సంగతే తనకు తెలియదన్నట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. నెల్లూరులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. జగన్ లక్కీ నంబర్ లక్ష అని చెప్పిన ఆనం.. రూ. లక్షతో ఆయన పెట్టిన కంపెనీలన్నీ వేల కోట్లకు చేరుకున్నాయని ఆరోపించారు. జగతి పబ్లికేషన్స్ కూడా రూ. లక్ష పెట్టుబడితో పెట్టిందేనని తెలిపారు. ఇందులో రూ. 35వేలు విజయసాయిరెడ్డి, జె. జగన్‌మోహన్‌రెడ్డి రూ.30 వేలు, కామత్ అనే మరో వ్యక్తి రూ.35 వేలు పెట్టుబడి పెట్టారని చెప్పారు. తొలుత విజయసాయిరెడ్డి సాక్షిలో డైరెక్టర్‌గా ఉన్నారని ఆనం తెలిపారు. ఆయన రాజీనామా చేయగానే జగన్ డైరెక్టర్ అయ్యారని.. ప్రస్తుతం ఆయన సతీమణి భారతీరెడ్డి కొనసాగుతున్నారని చెప్పారు. ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి కూడా ఆ సంస్థకు డైరెక్టర్‌గా పని చేశారన్నారు. వీళ్లంతా డైరెక్టర్లుగా ఉంటే జగన్‌కు సంబంధం లేదని అంటే ఎలా అని ప్రశ్నించారు. 'లక్ష రూపాయల కంపెనీలు రూ. వేల కోట్లుగా మారాయి. వైఎస్ కుటుంబం మొత్తానికి సాక్షిలో వాటాలు ఉన్నాయి. తనకేమీ సంబంధం లేనట్లు జగన్ వచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారు' అని ఆనం మండిపడ్డారు.

## జిల్లాల పర్యటనలకు షర్మిల ప్లాన్

### మడకశిర నుంచి ప్రారంభించే ఛాన్స్

**విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 30:** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలి బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి స్పీడ్ మీద ఉన్న షర్మిల మరో స్టెప్ ముందుకు వేస్తున్నారు. పార్టీలో ఉత్సాహం నింపిన ఆమె... ఇప్పుడు జనాల్లోకి వెళ్లేందుకు గ్రౌండ్ ప్రిపేర్ చేస్తున్నారు. ఎన్నిక నోటిఫికేషన్ పడే నాటికి దాదాపు అన్నిజిల్లాలను కవర్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఫిబ్రవరి 3,4 తేదీల నుంచి షర్మిల జిల్లాల పర్యటన చేపట్టబోతున్నారు. అన్ని జిల్లాల్లో భారీ బహిరంగ సభలు, ప్రజలతో ముఖాముఖి నిర్వహించనున్నారు. ఈ టూర్‌లను అనంతపురం మడకశిర నుంచి ప్రారంభించబోతున్నారు. దీనికి సంబంధించిన పూర్తి షెడ్యూల్ ఒకటిరెండు రోజుల్లో వచ్చే ఛాన్స్ ఉందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. కాగా... ఏపీసీసీ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టాక షర్మిల తన మార్క్ చూపించడం మొదలుపెట్టారు. ముఖ్యంగా సొంత అన్న అని కూడా చూడకుండా జగన్‌పై ఫైర్ అవుతున్నారు. తన కుటుంబాన్ని చీల్చారంటూ జగన్ చేసిన వ్యాఖ్యలపైనా షర్మిల్ కౌంటర్ అటాక్ ఇచ్చారు. 'అసలు కుటుంబాన్ని చీల్చింది ఎవరు నువ్వు కాదా'.. అంటూ జగన్‌పై మండిపడ్డారు. రోజురోజుకూ జగన్‌పై తన మాటల ప్రవాహాన్ని షర్మిల పెంచుకుంటూ పోతున్నారు. 'జగన్ అసలు నా అన్నే కాదు' అంటూ ఫైర్ అయ్యారు కూడా. అయితే షర్మిలను టార్గెట్ చేస్తూ వైసీపీ నేతలు కూడా మూకుమ్మడిగా మాటల దాడికి దిగారు. దీంతో తనపై విమర్శలు గుప్పిస్తున్న వైసీపీ నేతలకు కూడా షర్మిల వార్నింగ్‌లు ఇస్తూ విరుచుకుపడుతున్నారు. ఈ క్రమంలో షర్మిల, వైసీపీ నేతల మాటల యుద్ధంతో ఏపీలో రాజకీయాలు హాట్ హాట్‌గా మారాయి.

అనంతపురం, యదార్థవాది ప్రతినిధి, జనవరి 30: రాష్ట్రంలో సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న కుటుంబాలలో జేసీ దివాకర్ రెడ్డి ఫ్యామిలీ ఒకటి. జేసీ దివాకర్ రెడ్డి పేరు చెప్పగానే ఏపీలో రాజకీయంగా తెలియని వారు ఉండరు. అ కుటుంబం నుంచి గత ఎన్నికల్లో అనంతపురం పార్లమెంట్ అభ్యర్థిగా జేసీ దివాకర్ రెడ్డి తనయుడు జేసీ పవన్ కుమార్ రెడ్డి పోటీ చేశారు. ప్రస్తుతం ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అనంతపురం పార్లమెంటు అభ్యర్థిగా పవన్ పోటీ చేస్తాడా.. జేసీ పవన్ కుమార్ రెడ్డికి చంద్రబాబు ఏం చెప్పారనేది ఆసక్తికరంగా మారింది. గత ఎన్నికల్లో అనంతపురం పార్లమెంటు అభ్యర్థిగా మాజీ ఎంపీ జేసీ దివాకర్ రెడ్డి తనయుడు జేసీ పవన్ రెడ్డి పోటీ చేసి ఓటమి చెందారు. అనంతరం వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీ కార్యక్రమాలకు జేసీ పవన్ కుమార్ రెడ్డి దూరంగా ఉంటూ వస్తున్నారు. గత సంవత్సరం నుంచి జేసీ పవన్ కుమార్ రెడ్డి రాజకీయంగా యాక్టివ్ అవుతారని జేసీ పవన్ రెడ్డి వర్గం చెబుతూ వస్తోంది. గత కొద్ది కాలంగా చేసి పవన్ రెడ్డి పార్టీ మారుతున్నారని కూడా ప్రచారం జోరుగా సాగింది. జనసేన పార్టీ నుంచి ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఏదో ఒక అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉంటారంటే కూడా చర్చ నడిచింది.. జేసీ పవన్ కుమార్ రెడ్డి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వస్తుండడం పార్టీ మారుతున్నారన్న వార్తలు రావడంతో కొంతమంది అనంతపురం పార్లమెంటు అభ్యర్థులుగా కొందరు పోటీ చేసేందుకు ఆసక్తి చూపారు. మరోవైపు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అనంతపురం పార్లమెంటు నుంచి ఎవరిని అనంతపురం పార్లమెంటు అభ్యర్థిగా జేసీ పవన్ కుమార్ రెడ్డి తన సమీప ప్రత్యర్థి బోయ సామాజిక వర్గానికి చెందిన తలారి రంగయ్య చేతిలో ఓటమి చవిచూశారు. ప్రస్తుతం ఎన్నికలు సమీపిస్తుండడంతో జేసీ పవన్ కుమార్ రెడ్డి, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి నిన్న చంద్రబాబుని కలవడం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. రానున్న ఎన్నికల్లో జేసీ పవన్ కుమార్ రెడ్డికి అనంతపురం పార్లమెంట్ అభ్యర్థిత్వంపై క్లారిటీ ఇవ్వాలని జేసీ పవన్ రెడ్డి చంద్రబాబును కోరినట్లు తెలుస్తోంది. చంద్రబాబు ఈ అంశాన్ని సున్నితంగా తోసిపుచ్చినట్టు సమాచారం. రానున్న ఎన్నికల్లో అనంతపురం పార్లమెంటు అభ్యర్థులుగా బీసీ సామాజికవర్గానికి చెందిన వ్యతిని బరిలో దించుతునట్లు జేసీ పవన్ కుమార్ రెడ్డికి, జేసీ ప్రభాకర్ రెడ్డికి చెప్పినట్లు సమాచారం. ఇప్పటికే అనంతపురం జిల్లా పార్లమెంటు అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీలోని ఇద్దరు సీనియర్ నాయకుల పేర్లు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బికే పార్థసారథి, అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు పేర్లను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. తెలుగుదేశం, జనసేన కుటుంబంలో భాగంగా అభ్యర్థుల ఎంపికపై చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ చర్చించిన అనంతరం మరి కొద్ది రోజుల్లోనే అభ్యర్థులను అధికారికంగా ఖరారు చేస్తున్నట్లు తెలుస్తోంది. చంద్రబాబు తీసుకున్న ఈ నిర్ణయంతో సుదీర్ఘ రాజకీయ అనుభవన జేసీ కుటుంబం దీన్ని ఎలా తీసుకుంటుందో అని జిల్లా వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది.

చెందుతున్నాయి. అంతటితో ఆగని షర్మిల తల్లి విజయమ్మ ప్రస్తావన తీసుకొచ్చేసరికి జగన్ కు ఏం చేయాలో పాలు పోవడం లేదు. అమ్మను తన వైపు తిప్పుకోవడమే శ్రేయస్కరమని అయన ఒక నిర్ణయానికి వచ్చారు.వైసీపీలో వైఎస్సార్ లేరని.. వై అంటే వైవి సుబ్బారెడ్డి, ఎస్ అంటే సాయిరెడ్డి, ఆర్ అంటే రామకృష్ణారెడ్డి అంటూ షర్మిల సెటైరికల్ గా మాట్లాడారు. దాచుకోవడం, దోచుకోవడమే జగన్ పని అని.. వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనతో పోలిక ఏంటని ప్రశ్నించారు. దీంతో షర్మిల వ్యాఖ్యలు ప్రజల్లోకి బలంగా వెళ్తున్నాయి. ముఖ్యంగా వైఎస్ అభిమానుల్లో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ఎక్కువమంది షర్మిల వ్యాఖ్యలను సమర్థిస్తున్నారు. ఇలానే కొనసాగితే మెజారిటీ వైఎస్సార్ అభిమానులు జగన్ కు దూరం కావడం తథ్యం. షర్మిలను కట్టడి చేయడానికి జగన్ చేయని ప్రయత్నం లేదు. వైసీపీ సోషల్ మీడియాతో పాటు రాష్ట్రస్థాయి నేతలను సైతం రంగంలోకి దించారు. అయినా సరే అమె వెనక్కి తగ్గడం లేదు. దీంతో ఇప్పుడు జగన్ కు తల్లి విజయమ్మ గుర్తుకొచ్చింది. చెల్లిని కట్టడి చేయలేకపోతే తనకు ఇబ్బందులు తప్పవని గ్రహించిన జగన్ నేరుగా తల్లికి ఫోన్ చేసి శరణు కోరారు.సీఎం జగన్ తల్లికి నేరుగా ఫోన్ చేసినట్లు తెలుస్తోంది. ప్రాధేయ పడినట్లు వార్తలు వస్తున్నాయి. ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత పెరిగింది.. దానికి షర్మిల ఆజ్యం పోస్తోంది. ఒకవేళ నేను ఓడిపోతే జైలుకెళ్లాల్సి ఉంటుంది. అదే జరిగితే కేసుల్లో శిక్ష పడే అవకాశం ఉంది. నా జీవితం జైలుకే అంకితమైపోతుంది. నువ్వు రావాలి అమ్మా అంటూ జగన్ బతిమిలాడుకున్నట్లు ముందుకు వచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. అయనకు మద్దతుగా ప్రచారం చేయడానికి ఒప్పుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఇన్నాళ్ళు అమె కూతురు షర్మిల వైపే ఉన్నారు. అమె తెలంగాణలో రాజకీయ పార్టీ పెట్టడంతో వైసిపి గౌరవ అధ్యక్షురాలి పదవికి రాజీనామా చేశారు. కొన్ని సందర్భాల్లో అమె షర్మిల కోసం రోడ్డు ఎక్కారు. ఇప్పుడు కుమారుడు వైపు వెళతా అనడంతో షర్మిల అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. అయితే షర్మిల కాదంటున్న జగన్ గడ్డు పరిస్థితుల దృష్ట్యా అయనకు మద్దతుగా ప్రచారం చేయాలని విజయమ్మ నిర్ణయించుకున్నట్లు సమాచారం. దీనిపై ఒకటి రెండు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.అయితే జగన్ వైఖరిపై వైసీపీలోనే భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. మొన్నటి వరకు జగన్ తనను చూసి ప్రజలు ఓటు వేస్తారని చెప్పుకొచ్చారు. తల్లి, చెల్లిని దూరం చేశారని విమర్శ వచ్చినప్పుడు వైసిపి నుంచి అ స్థాయిలో ప్రతిస్పందన లేదు. షర్మిలకు అంత సీన్ లేదని చాలా తేలిగ్గా తీసుకున్నారు. తెలంగాణ రాజకీయాల్లో విఫలమైన అమె ఏం చేస్తుందిలే అంటూ ఎద్దేవా చేశారు. కానీ రోజురోజుకు అమె విమర్శలు పెరగడంతో జగన్ కు ఏం చేయాలో పాలు పోవడం లేదు. షర్మిల కామెంట్స్ పాజిటివ్ ఓటు బ్యాంకు పై ప్రభావం చూపుతున్నాయి. వైసిపి సంప్రదాయ ఓటర్లు దూరమవుతారన్న ఆందోళన జగన్ లో కనిపిస్తోంది. దానికి కొంతవరకు కట్టడి చేయాలంటే తల్లి విజయమ్మ అవసరం. అందుకే జగన్ తల్లిని శరణు కోరుకుంటున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఫ్రీ స్కూటీకి దరఖాస్తు చేసుకోండి..



హైదరాబాద్, : యదార్థవాది ప్రతినిధి, జనవరి 30: మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలుకు శ్రీకారం చుడుతోంది. ఇప్పటికే ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితిని పెంచింది. తాజాగా యువతుల సాధికారతను పెంచే ఉచిత స్కూటీ పథకం అమలు చేయబోతోంది. 18 ఏళ్లు నిండిన యువతులంతా ఈ పథకానికి అర్హులే. ఈ స్కీం ద్వారా యువతులు ఉచితంగా స్కూటీలు పొంది తాము వెళ్లాలనుకునే చోటుకు వెళ్లొచ్చు.

అలాగే యూనివర్సిటీల్లో తరగతులకు హాజరయ్యే అవకాశం ఉంటుంది. తద్వారా వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. ఈ పథకానికి ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవచ్చు. అయితే దరఖాస్తుదారులకు ఉండాల్సిన అర్హతలు, కావాల్సిన డాక్యుమెంట్లు, గుర్తింపు కార్డులు ఏమిటో తెలుసుకుందాం.

ఉచిత స్కూటీ కోసం దరఖాస్తు చేసుకునే యువతి తెలంగాణ పౌరురాలై ఉండాలి. తప్పనిసరిగా ఫిమేల్ అయి ఉండాలి. ప్రస్తుతం చదువుకుంటూ ఉండాలి. తెలంగాణలో పేద కుటుంబానికి చెందిన యువతి అయి ఉండాలి. ఇంటర్ పాస్ అయిన వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి.

కావాల్సిన పత్రాలు...: ఉచిత స్కూటీ పథకానికి దరఖాస్తు చేసుకునే యువతులు ఆధార్‌కార్డు, పాన్ కార్డు, వయసు ధ్రువీకరణ పత్రం, రెసిడెన్షియల్ ప్రూఫ్, వార్షిక ఆదాయం ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, మొబైల్ నంబర్, ఈమెయిల్ ఐడీ, దరఖాస్తు ఫీజులతోపాటు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు కావాలి.స్కూటీ పథకం కోసం ముందుగా ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్ ముందుగా ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్ లోకి వెళ్లాలి. హోంపేజీలో త్వరలోనే ఆన్ లైన్ అప్లికేషన్ ఫారమ్ అందుబాటులో ఉంచనున్నారు. అందులో అప్లై ఆన్‌లైన్ బటన్ క్లిక్ చేయాలి. వెంటనే దరఖాస్తు ఫాం ఓపెన్ అవుతుంది. అందులో పేరు, చిరునామా, ఆధార్ నంబర్ వంటి వివరాలు నింపాలి. తర్వాత సంబంధిత పత్రాలను స్కాన్ చేసి అప్‌లోడ్ చేయాలి. అంతా పూర్తిచేశాక సబ్‌మిట్ బటన్‌పై క్లిక్ చేయాలి.దరఖాస్తుల ప్రక్రియ పూర్తయ్యాక ప్రభుత్వం వాటిని పరిశీలిస్తుంది. అర్హతలు, పత్రాలను పరిశీలించి అన్నీ సరిగా ఉంటే వారిని అర్హులుగా ప్రకటిస్తుంది. అ తర్వాత లబ్ధిదారులకు స్కూటీలు మంజూరు చేస్తుంది. స్కూటీలు తీసుకున్నవారు తప్పనిసరిగా చదువుకునేందుకు వెళ్లాల్సి ఉంటుంది.

# వెనుకబడిన దళితులకు అండగా ఉంటాం

## - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మన్



పెద్దపల్లి యదార్థవాది ప్రతినిధి, జనవరి 30: వెనుకబడిన దళితులందరికీ అండగా ఉంటామని ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మన్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. మాజీ కౌన్సిలర్ ఈర్ల స్వరూప సురేందర్ అద్వర్యంలో పట్టణంలోని ఎన్ఎస్ గార్డెన్లో మాదిగ అత్మీయ ఘన సన్మానోత్సవానికి విచ్చేసిన అయన మాట్లాడుతూ గత ప్రభుత్వం మాదిగల సంక్షేమాన్ని మరిచి, రాజకీయంగా మాదిగలను ఉపయోగించుకున్నదని విమర్శించారు. సహజ సంపదలను దోచుకొని, కోట్లాది రూపాయలు దోచుకున్నారని ఆరోపించారు. తనకు వ్యాపారాలు లేవని, పూర్తి సమయాన్ని నియోజకవర్గ అభివృద్ధికి కేటాయిస్తానని తెలిపారు. దళిత కాలనీల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ఖచ్చితంగా వందరోజుల్లో పూర్తి చేస్తామని, కరెంటు బిల్లులు ఎవరూ కట్టవద్దని స్పష్టం చేశారు. దళిత జాతి నాపట్ల చూపెడుతున్న ప్రేమకు దాసోహమయ్యాని ఆనందం వ్యక్తం చేశారు. తెలంగాణా ఉద్యమంలో వీరోచిత త్యాగాలకు పాల్పడిన ఈర్ల సురేందర్ త్యాగానికి తగిన ప్రాధాన్యత పార్టీ పరంగా లభించేలా చూస్తామని హామీ ఇచ్చారు. తదుపరి విజయరమణారావుతో పాటు ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మన్ కుమారును సభ్యులు సన్మానించారు. అంతకు ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాల్వ శ్రీరాంపూర్ మాజీ జడ్పీటీసి గోపగాని సారయ్య గౌడ్, పెద్దపల్లి మాజీ ఎంపిపి సందనవేన రాజేందర్, దళిత ఉద్యోగుల మాతంగి శ్రీనివాస రావు, అడ్లూరి చంద్రశేఖర్, కుక్క నారాయణ, అక్కపాక తిరుపతి, పెర్క రాజేషం, పెర్క రామస్వామి, జనగామ శ్రీధర్, మడిపల్లి శంకరయ్య, శోభ, పెర్క రామస్వామి, వడ్డెపల్లి ఎల్లేష్, ఈర్ల రవీందర్, మాచర్ల వైకుంఠం, కౌన్సిలర్లు నూగిల్ల మల్లయ్య, భూతగడ్డ సంపత్, శ్రీమన్నారాయణ, బొడ్డుపల్లి శ్రీనివాస్, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల వాడకం నిర్మూలనకు పకడ్బందీ చర్యలు

## అదనపు కలెక్టర్ కే. వెంకటేశ్వర్లు



జయశంకర్ భూపాలపల్లి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 30: మాదకద్రవ్యాల నిర్మూల నకు పకడ్బందీ కార్యచరణ రూపొందించి అమలు చేయాలని అదన పు కలెక్టర్ కే. వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులను ఆదేశించారు. డ్రగ్స్ , గంజాయి, వంటి మాదక ద్రవ్యాల వాడకం నిర్మూలన అంశం పై అదనపు కలెక్టర్ మంగళ వారం సంబంధిత అధికారులతో తన ఛాంబర్ లో కమిటీ సమావేశం నిర్వహించారు.గ్రామాల్లో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల సహకారంతో డ్రగ్స్ వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, మాదక ద్రవ్యాలు వ్యసనం ఉన్న వారిని గుర్తించాలని కలెక్టర్ సూచించారు. మాదక ద్రవ్యాలైన గంజాయి వాడేవారు ప్రతి గ్రామంలో ఉన్నారని, వారి ద్వారా సరఫరా చేసే వారిని గుర్తించి కఠినంగా వ్యవహరించా లని, ఎక్సైజ్ మరియు పోలీస్ శాఖలు ప్రణాళికాబద్ధంగా పని చేయా లని కలెక్టర్ సూచించారు. మాదక ద్రవ్యాల వాడకం నిర్మూలనలో విద్యాశాఖ కీలక పాత్ర పోషించాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాలోని అన్ని విద్యా సంస్థల పరిసరాల్లో గల దుఖనాల్లో తనిఖీలు నిర్వహించాలని,ఉపాధ్యాయుల ద్వారా మాదకద్రవ్యాల వాడకం వల్ల వచ్చే నష్టాల పై అవగాహన కల్పించాలని, మాదక ద్రవ్యాలు వాడే విద్యార్థులను గుర్తించి వారికి, వారి తల్లదండ్రులకు కౌన్సెలింగ్ అందజే యాలనే తెలిపారు. పాఠశాలలో వ్యత్యాసంగా ప్రవర్తించే విద్యార్థులను గుర్తించి, దానికి గల కారణాలను విచారించాలని, మాదక ద్రవ్యాలు వాడుతున్నట్లు తెలిస్తే సంబంధిత తల్లిదండ్రులకు వెంటనే సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు.సమావేశంలో పాల్గొన్న అదనపు ఎస్పీ ఏ.నరేష్ కుమార్ మాట్లాడుతూ ఈ మాసం లో 5 గంజాయి కేసులు బుక్ చేసి 4 కేజీల గంజాయి స్వాధీనం చేసుకొని 9 మంది నిందితులను అరెస్ట్ చేశామని, ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి కలశాలలో యాంటీ డ్రగ్ కమిటీ లను ఏర్పాటు చేయాలని ఇప్పటి వరకు 25 కళాశాలలో మాదక ద్రవ్య వ్యతిరేఖ కమిటి లను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. జిల్లా లో గంజాయి హాట్ స్పాట్ లను గుర్తించాలని, గంజాయి వాడుతున్నవారి, సరఫరా చేస్తున్న వారి సమాచారాన్ని ప్రజలు సైతం సమీప పోలీసులకు లేదా ఎక్సైజ్ అధికారులకు అందజేయాలని కోరారు. జిల్లాలో ఎక్సైజ్ మరియు పోలీసు శాఖ సమన్వయంతో సర్వైలెన్స్ బృందాలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో డి.పి.అర్. ఓ. వి. శ్రీధర్, డి. ఏ.ఓ. విజయ భాస్కర్, అటవీ , ఎక్సైజ్, విద్యా, పోలీస్, శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల త్యాగాలు మరువరాదు

### వాటిని ఆచరణలో పెట్టడమే నివాళి: కొండా సురేఖ

హైదరాబాద్, : దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల ఆశయాలను ఆచరణలో పెట్టడమే మనం వారికిచ్చే అసలైన నివాళి అని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. మహాత్మాగాంధీ వర్ధంతి-సందర్భంగా దేశం కోసం పోరాడుతూ అసువులు బాసిన అమరవీరుల త్యాగాలను మంత్రి స్మరించుకున్నారు. గాంధీజీ, భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్, సుభాష్ చంద్రబోస్, చంద్రశేఖర్ ఆజాద్ వంటి ఎందరో దేశభక్తులు భరతజాతి విముక్తికై తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించి, చరిత్రలో అజరామరమైన స్థానాన్ని పొందారని అన్నారు. దేశం పై ప్రేమతో అసమానమైన పోరాట తీరును ప్రదర్శించిన మరెందరో వీరుల తెగువ, పోరాట పటిమ ప్రజల గుండెల్లో గూడు కట్టుకొని ఉంటుందని మంత్రి పేర్కొన్నారు.

# మోడీ ప్రభుత్వ తీరుకు నిరసన : వి.శ్రీనివాసరావు





విజయవాడ యదార్థవాది ప్రతినిధి, జనవరి 30: నేడు మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని రాష్ట్ర ప్రయోజనాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మోడీ ప్రభుత్వ తీరుకు నిరసనగా, మంగళవారం ఉదయం విజయవాడ లెనిన్ సెంటర్ వద్ద ప్రత్యేక హోదా సాధన సమితి అధ్వర్యంలో ' అత్మ గౌరవ దీక్ష ' ను నిర్వహించారు. ముందుగా వామపక్ష నాయకులు గాంధీ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ? మతోన్మాదులు మహాత్మాగాంధీని హత్య చేసిన రోజు ఇది అని అన్నారు. దేశాన్ని బలహీనపరిచి విధ్వంసం చేయాలనుకున్న అ మతోన్మాద శక్తులే నేడు ప్రభుత్వంలో ఉన్నాయని ధ్వజమెత్తారు. అ శక్తులే అంధ్రప్రదేశ్ అభివృద్ధిని కూడా కుంటుపరుస్తున్నాయన్నారు. గత 10 సంవత్సరాలుగా ఈ రాష్ట్ర ప్రజలు ప్రత్యేక హోదా కోసం పోరాడుతుంటే కనీసం స్పందించకుండా, ' మేం ప్రత్యేక హోదా ఇవ్వం ? ఏం చేసుకుంటారో చేసుకోండి ' అంటూ? రాష్ట్ర ప్రయోజనాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మోడీ ప్రభుత్వ తీరుకు నిరసనగా ఈరోజు నిరసన దీక్షను గాంధీ మహాత్ముడి సాక్షిగా ప్రారంభించామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ నిరసనలు కొనసాగుతున్నాయన్నారు. ఢిల్లీకి కూడా వెళ్లి పార్లమెంటు సమావేశాలు జరిగే సమయంలో అక్కడ నిరసనలు తెలపాలని ప్రత్యేక హోదా సాధన సమితి పిలుపునిచ్చిందన్నారు. 2019 ముందు కోతలు కోసిన అధికార వైసిపి, ప్రతిపక్ష పార్టీలు టిడిపి, జనసేనలు? మోడీకి కొమ్ముకాస్తున్నాయన్నారు. పార్లమెంటులో ప్రత్యేక హోదా గురించి మాట్లాడినందుకు గల్లా జయదేవ్ పై ఈడీని ప్రయోగించారని. ప్రత్యేక హోదా అడిగినవారిపై కక్ష సాధింపుచర్యలు చేపట్టడం క్షమించరాని నేరం అని అన్నారు. సొంత పార్టీ ఎంపి ఈ ఆరోపణలు చేస్తుంటే టిడిపి ఏమాత్రం నోరెత్తకుండా మౌనంగా ఉందని ఇది వారి అసమర్థతకు నిదర్శనమని నిప్పులు చెరిగారు. కాబట్టి ప్రత్యేక హోదా సాధన సమితి అధ్వర్యంలో నేడు ప్రారంభించిన ఈ అత్మ గౌరవ దీక్షను రాష్ట్రవ్యాప్తంగా అందరూ కలిసి జయప్రదం చేయాలని వి.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.

## ఖమ్మంలోనూ గంజాయి చాక్లెట్ల కలకలం

**ఖమ్మం, యదార్థవాది ప్రతినిధి, జనవరి 30:**రాష్ట్రంలో గంజాయి చాక్లెట్లు కలకలం సృష్టిస్తున్నాయి. హైదరాబాద్ శివార్లలోని నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలోని కోకాపేట ప్రాంతంలో గంజాయి చాక్లెట్లు అమ్ముతున్న ఉదంతం మరవక ముందే.. తాజాగా ఖమ్మంలో గంజాయి చాకెట్లు లభించడం ఆందోళన కలిగిస్తున్నాయి. ఖమ్మంలో నిందితుల నుంచి మూడు కిలోల గంజాయి చాక్లెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కాగా, హైదరాబాద్ శివార్లలోని నార్సింగిలో గంజాయి చాకెట్లు కలకలం సృష్టించాయి. నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలోని కోకాపేట ప్రాంతంలో గంజాయి చా÷-లకెట్లు అమ్ముతున్న వ్యక్తిని ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడిని ఒడిశాకు చెందిన సౌమ్యా రాజన్‌గా గుర్తించారు. అతని నుంచి 40 గంజాయి ప్యాకెట్లను సాధీనం చేసుకున్నారు. భవన నిర్మాణ కార్మికులకు చా÷-లకెట్లను అమ్ముతుండగా పట్టుకున్నామని పోలీసులు తెలిపారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తు చేస్తున్నామని చెప్పారు. వాటిని ఎక్కడి నుంచి తీసుకొచ్చాడనే విషయమై ఆరాతీస్తున్నారు.

దేశ సార్వత్రిక ఎన్నికలు, పలు రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ముందు బీహార్ రాజకీయాలు ఏవగింపు కలిగించేలా ఉన్నాయి. తాను నిబద్ధ రాజకీయనేతగా చెప్పుకుంటూ వచ్చిన నితీశ్ కుమార్ అవకాశవాద రాజకీయాలకు అద్యుడిగా నిలిచిపోయారు. ఎప్పటికప్పుడు తన విధానాలను మార్చుకుంటూ పోవడం రాజకీయాల్లో అయనను మించిన వారు ఎవరూ లేదనరి చెప్పుకోవాలి. అవసరమైతే కాంగ్రెస్ కూటమితో..లేదంటే బిజెపి కూటమితో జతకట్టడం అలవాటు చేసుకున్నారు. పదవి కోసం నానాగడ్డీ తినడం లాలూ దగ్గర నేర్చుకున్నారా అన్న అనుమానాలు వస్తున్నాయి.ఇంతటి దిగజారుడు రాజకీయాలు గతంలో.. ఇకముందు కూడా ఎవరు చేయరేమో. ఎన్నికల్లో గెలుపోటములు మాత్రమే ప్రధానం అనుకునే వైఖరి ప్రమాదకరం. ఎందుకంటే.. ప్రజా సమస్యల కోసం నిలబడి పోరాడే చిత్తశుద్ధి గల నాయకుడు గెలిచే అవకాశం లేకపోయినా సరే, పార్టీలు అలాంటి వారికి టిక్కెట్లు ఇచ్చి నిలబెట్టాలి, ప్రోత్సహించాలి. వారికి అన్ని రకాలుగా అండగా నిలబడి పార్టీనే గెలిపించుకోవాలి. ఒకటి రెండు చోట్ల ఓటమి చెందవచ్చు కానీ.. ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేసే వారికి లభించే గుర్తింపు కావాలి. అ మాత్రం గుర్తింపు ఉంటే వారిలోని చిత్తశుద్ధి సడలిపోకుండా ఉంటుంది. కానీ పార్టీలు అలాంటి నిజమైన నాయకుల్ని తయారుచేయడం గురించి పట్టించుకోవడం లేదు. అలాంటి వారు ఉన్నా.. ప్రోత్సహించే ఉద్దేశమూ లేదు. అధికారం, ధనార్జన మాత్రమే లక్ష్యాలుగా ఉంటున్నాయి. దానికి తగ్గట్టుగానే అభ్యర్థుల ఎంపిక జరుగుతోంది. అంతిమంగా ప్రజల కోసం పనిచేయడం మాత్రమే తెలిసిన వారు పట్టడంలో...అవసరాన్ని బట్టి గోడదూకడంలో నితీష్ ముందుటారని నిరూపించు కున్నారు. ఎప్పుడు ఎవరికి చేయిస్తారో ..ఎప్పుడు ఎవరితో కలుస్తారో ...రాజకీయ విశ్లేషకులు కూడా అంచనా వేయలేకపోతున్నారు. తలపండిన రాజకీయ నేతలు, పండితులు కూడా నితీష్ కుమార్ వ్యూహాల ను పసి గట్టలేకపోయారు. పదవి కోసం ఎంతకైన దిగజారుతాడని మాత్రం ఇప్పుడు మరోమారు రుజువు అయ్యింది. రాజకీయ విలువలు గురించి అవసరం లేదు. సీఎం పదవి తర్వాతే ఏదైనా అంటాడు. సీట్లు ఎవరికి ఎక్కువున్నా సీఎం పదవి తనదే అంటారు నితీష్ కుమార్. 2013 నుంచి ఇప్పటికి నాలుగుసార్లు కూటముల మార్చేశారు నితీష్. ఎన్నిసార్లు కూటములు ఫిరాయించినా..20 ఏళ్లుగా అయనే ముఖ్యమంత్రి. బీహార్‌లో మహాగడ్‌బంధన్‌కు రాంరాం చెప్పారు. నితీష్ కుమార్...యూటర్న్ తీసుకోవడం ఇదేం తొలిసారి కాదు. గతంలో అనేకసార్లు అయన కూటమిలు మార్చేశారు. మొదట్నుంచి నితీష్ రాజకీయ రూటే సపరేటు... జనతాదళ్‌తో రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన నితీష్... అ పార్టీ తరపున 1985లో తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1994లో అ పార్టీని చీల్చి సమతాపార్టీ పెట్టుకున్నారు. 1996లో లోక్‌సభకు ఎన్నికైన అయన అటల్ ప్రభుత్వంలో కేంద్రమంత్రిగా పనిచేశారు. 2003లో తన పార్టీని జేడీయూలో విలినం చేసేసారు. అ తర్వాత అ పార్టీకి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. అప్పట్నుంచి అయనకు తిరుగు లేకుండా పోయింది. 2005లో బీజేపీతో చేతులు కలిపిన అయన ఘనవిజయం సాధించి తొలిసారి బీహార్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్నారు. 2010లోనూ బీజేపీతో కలిసే ఎన్నికలకు వెళ్లి విజయం సాధించారు. ఎన్నికల్లో ఘన విజయం సాధించారు. అయితే 2017లో మహాగడ్‌బంధన్‌కు హ్యాండిచ్చి కమలం గూటికి చేరిపోయారు. ఐఅర్‌సీటీసీ కుంభకోణంలో...సీబీఐ లాలుప్రసాద్ ఇంట్లో సోదాలు చేయడంతో అర్జేడీ, కాంగ్రెస్ కూటమికి గుడ్ బై చెప్పారు. 2020లో తక్కువ మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. 2022లో మళ్లీ బీజేపీని వదిలి మహాగడ్‌బంధన్ అంటూ కూటమిని ఏర్పాటు చేశారు. అర్జేడీ కంటే జేడీయూకు తక్కువమంది ఎమ్మెల్యేలు ఉన్నా నితీషే సీఎం అయ్యారు. మళ్లీ రెండేళ్లు కూడా కాకముందే మళ్లీ యూటర్న్ తీసుకున్నారు. రకరకాల కారణాలతో కూటములు మార్చే నితీష్ ఈసారి బయటకు రావడానికి కారణం ఇండియా కూటమి ప్రధాన మంత్రి ఫేస్ కాలేకపోవడమే అంటున్నారు. ఇండియా కన్వీనర్‌గా ఖర్గేను ప్రకటించడంతో ఇక తనకు ఛాన్స్ రాదని నితీష్ డిసైడైనట్లు కనిపిస్తోంది. పైగా మరోసారి కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వమే వస్తుందన్న అంచనాలు కూడా అయన్ను అలోచనలో పడేశాయి. ఉత్తరాదిలో ప్రధాని మోడీ హవా కొనసాగుతోంది. పైగా కర్పూరి ఠాకూర్‌కు భారతరత్నతో బీహార్‌లో పొలిటికల్ ఈక్వేషన్స్ మార్చేశారు మోడీ... దీంతో నితీష్‌కుమార్ జాగ్రత్తపడ్డారు. మోడీని ఢీ కొట్టలేని పరిస్థితులు, బలం లేకపోవడంతో బీజేపీతో కలసి నడవాలని నిర్ణయించుకున్నారు. అందుకే అయన బిజెపి కూటమిలో చేరి తన పదవిని పదిలం చేసుకున్నారు. రాజకీయంగా దిగజారుడు వ్యవహారాలకు నితీశ్ పెద్దపీట వేశారు. దీంతో అయన తన నిజాయితీని కలో÷-పోయారు. పదవికోసం ఎంతకైనా దిగజారే నేతగా చరిత్రలో నిలిచిపోతారు.

లావణ్య.. ఒక హీరో ప్రియురాలు అని తెలింది. రిమాండ్ రిపోర్టులోని అంశాల అధారంగా.. విజయవాడ నుంచి ఉన్నత చదువులు కోసం లావణ్య హైదరాబాద్‌కు వచ్చింది. జల్సాలకు అలవాటు పడిపోయి టాలీవుడ్‌లో ఛాన్స్ కోసం లావణ్య ప్రయత్నించింది. మ్యూజిక్ టీచర్‌గా పని చేస్తూ చిన్న సినిమాల్లో కేరెక్టర్ అర్టిస్టుగా లావణ్య నటించింది. కొన్ని షార్ట్ ఫిలింస్‌లో హీరోయిన్‌గా సైతం నటించింది. అ సమయంలోనే అమె జల్సాలకు అలవాటు పడింది. ఒక హీరోతో లవ్ అ్ఫ÷ర్ కూడా నడుపుతోంది. వరలక్ష్మి టిఫిన్స్ డ్రగ్స్ కేసులో అనుమానితురాలుగా ఉన్న లావణ్య .. గత కొంత కాలంగా ఉనిత్ ద్వారా డ్రగ్స్ తెప్పించుకుంటున్నట్టు పోలీసుల విచారణలో తేలింది. చిత్ర పరిశ్రమలో పలువురికి డ్రగ్స్ సరఫరా చేసినట్లుగా పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. లావణ్య సోషల్ మీడియా అకౌంట్‌లతో పాటు వ్యక్తిగత చాట్‌ని సైతం పోలీసులు పరిశీలించనున్నారు. చాలామంది వీఐపీలతో పరిచయాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. లావణ్యను కోర్టు అనుమతితో కస్టడీలోకి తీసుకుంటామని పోలీసులు చెబుతున్నారు.



# లావు స్థానంలో అనిల్ కుమార్ యాదవ్

గుంటూరు, : రాష్ట్రంలో మరోసారి అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్న అధికార వైసీపీ అందుకు అనేక ప్రయత్నాలను చేస్తోంది. ఇప్పటికే అనేక చోట్ల అభ్యర్థులను మారుస్తుండగా, మరికొన్ని చోట్ల అభ్యర్థులకు స్థాన చలనం కలిగిస్తున్నారు. తాజాగా మరో అసక్తికరమైన నిర్ణయం దిశగా వైసీపీ అడుగులు వేస్తోంది. నెల్లూరు సిటీ ఎమ్మెల్యేగా ఉన్న అనిల్ కుమార్ యాదవ్‌ను వచ్చే ఎన్నికల్లో నరసారావుపేట్ల పార్లమెంట్ స్థానం నుంచి బరిలోకి దించేందుకు వైసీపీ సిద్ధమవుతోంది.ఇక్కడ సిటింగ్ ఎంపీగా ఉన్న లావు శ్రీకృష్ణదేవరాయలు కొద్దిరోజులు కిందటే వైసీపీకి, ఎంపీ స్థానానికి రాజీనామా చేశారు. ముందు నుంచీ ఈ స్థానంపై వైసీపీ ప్రత్యేకంగా ఫోకస్ చేసింది. ఈ పార్లమెంట్ స్థానాన్ని తప్పక గెలవాలని భావిస్తున్న సీఎం జగన్మోహన్‌రెడ్డి బలమైన అభ్యర్థిని బరిలోకి దించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే సిటింగ్ ఎంపీగా ఉన్న లావు శ్రీకృష్ణదేవరాయలను గుంటూరు ఎంపీ స్థానానికి బదిలీ చేయాలని వైసీపీ అధిష్టానం నిర్ణయించింది. ఇందుకు ఎంపీ అంగీకరించకపోవడంతో కొద్దిరోజులపాటు ఈ స్థానంపై తర్జనబర్జన కొనసాగింది. అనూహ్యంగా శ్రీకృష్ణదేవరాయలు పార్టీకి రాజీనామా చేయడంతో ఈ స్థానానికి అభ్యర్థిని ఖరారు చేయడంపై వైసీపీ దృష్టి సారించింది.ముందుగా నాగార్జున యాదవ్‌కు ఈ స్థానాన్ని కేటాయించాలని సీఎం జగన్మోహన్‌రెడ్డి భావించినట్టు ప్రచారం జరిగింది. కానీ, ఈ పార్లమెంట్ స్థానం పరిధిలో ఎక్కువ మంది బీసీ ఓటర్లు ఉండడంతో.. అదే సామాజికవర్గానికి చెందిన ప్రముఖ వ్యక్తిని బరిలోకి దించడం ద్వారా అసెంబ్లీ స్థానాలపై పట్టు సాధించవచ్చని సీఎం భావించారు. ఇందుకు అనిల్ కుమార్ యాదవ్ సరైన వ్యక్తిగా భావించిన వైసీపీ అధిష్టానం ఈ మేరకు నిర్ణయాన్ని మాజీ మంత్రి చెవిలో వేసింది. అధిష్టానం నిర్ణయమే తన నిర్ణయమని చెబుతూ ఉండే అనీల్ కుమార్ యాదవ్ పార్లమెంట్‌కు వెళ్లేందుకు సిద్ధమైనట్టు చెబుతున్నారు. ఈ మేరకు అనుచరులతో సమాలోచనలను కూడా మంత్రి చేశారని చెబుతున్నారు. నరసారావు పేట పార్లమెంట్ స్థానం పధిలోని ఎమ్మెల్యే అభ్యర్థులంతా ఇక్కడి నుంచి బలమైన అభ్యర్థిని పార్లమెంట్‌కు పోటీ చేయించాలని అధిష్టానాన్ని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో అనిల్ కుమార్ యాదవ్ పేరును ప్రతిపాదించగా, ఎమ్మెల్యే అభ్యర్థులు కూడా సానుకూలంగా స్పందించడంతో వైసీపీ అ దిశగా అడుగులు ముందుకు వేస్తోంది. పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో.. మూడు స్థానాలు నుంచి రెడ్డి, రెండు స్థానాలు నుంచి కమ్మ, మరో రెండు స్థానాలు నుంచి కాపు సామాజికవర్గానికి చెందిన అభ్యర్థులు బరిలోకి దిగుతున్నారు. అంటే, ఏడు అసెంబ్లీ స్థానాలు నుంచి ఓసీ సామాజికవర్గానికి చెందిన అభ్యర్థులు బరిలోకి దిగుతుండడంతో.. పార్లమెంట్ స్థానం నుంచి బీసీ సామాజికవర్గానికి చెందిన వ్యక్తిని బరిలోకి దించడం సామాజిక సమతుల్యాన్ని పాటించినట్టు అవుతుందని పార్టీ అధిష్టానం భావిస్తోంది. లావు శ్రీ కృష్ణదేవరాయలు వంటి బలమైన వ్యక్తి పార్టీ నుంచి వెళ్లిపోయిన నేపథ్యంలో అంతే బలమైన అభ్యర్థిని బరిలోకి దించాలని వైసీపీ లెక్కలు వేసింది. బీసీ సామాజికవర్గంలో బలమైన నేతగా పేరుగాంచిన అనిల్ కుమార్ యాదవ్ అయితే అయా అసెంబ్లీ స్థానాలపై కూడా ప్రభావం ఉంటుందని వైసీపీ లెక్కలు వేసి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టు చెబుతున్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి నిర్ణయం మేరకు నడుచుకుంటానని గతంలో అనేకమార్లు ప్రకటించిన అనిల్ కుమార్ యాదవ్.. తాజా నిర్ణయం పట్ల కూడా సానుకూలంగానే స్పందించినట్టు చెబుతున్నారు. నెల్లూరు సిటీ నుంచి పోటీ చేసే ఉద్దేశంలో అయన అందుకు అనుగుణంగానే పని చేసుకుంటున్నారు. తాజాగా అధిష్టానం ఎంపీగా వెళ్లమని అదేశిస్తుండడంతో అ దిశగా పయనించేందుకు సిద్ధపడుతున్నారు. పార్టీకి ఎక్కడకు వెళ్లమంటే అక్కడికి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నట్టు అనిల్ కుమార్ సన్నిహితులు వద్ద చెబుతున్నారు. మంచి వాగ్ధాటి కలిగిన నాయకుడిగా వైసీపీలో అనిల్ కుమార్‌కు పేరుంది. నరసారావుపేటకు పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసినా.. అక్కడి ప్రజలు అక్కున చేర్చుకుంటారన్న నమ్మకాన్ని అనిల్ కుమార్ వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, జగన్ అన్న తనను విజయ తీరాల వైపు చేరుస్తారన్న నమ్మకాన్ని అనిల్ వ్యక్తం చేస్తున్నారు. ఇకపోతే, నెల్లూరు సిటీ సీటును మాత్రం తాను సూచించే వ్యక్తికి ఇవ్వాలని పట్టుబట్టే అవకాశముందన్న ప్రచారమూ జరుగుతోంది. అయితే, ఇప్పటి వరకు అనిల్ కుమార్ యాదవ్ నోటి నుంచి అటువంటి మాటలు రాలేదు గానీ సన్నిహితులు మాత్రం ఈ మేరకు చెబుతున్నారు. చూడాలి మరి వైసీపీ అధిష్టానం ఎంపీగా అనిల్ కుమార్ పేరును ఖరారు చేసి.. నెల్లూరు సిటీకి మరో అభ్యర్థిని బరిలోకి దించుతుందా..? చివరి నిమిషంలో ఏమైనా మార్పులు చేస్తుందా.

# డీఎంకే, కాంగ్రెస్ మధ్య.. గ్యాప్



చెన్నై, : ఇండియా. కూటమిలోని ఒక్కో పార్టీ కాంగ్రెస్ వరుస పెట్టి విమర్శలు సంధిస్తున్నాయి. ఇప్పటికే జేడీయూ ఏకంగా బీజేపీతో పొత్తుకి సిద్ధమైంది. అటు అప్ కూడా కాంగ్రెస్‌కి దూరంగానే ఉంటుంది. తృణమూల్ కాంగ్రెస్ పరిస్థితీ ఇంతే. ఇప్పుడు మరో కీలక పార్టీ అయిన డీఎమ్‌కే కాంగ్రెస్‌పై అసహనం వ్యక్తం చేసింది. కేవలం తమ స్వార్థం కోసం మాత్రమే ఎన్నికల్లో పోటీ చేస్తోందంటూ డీఎమ్‌కే మంత్రి ఒకరు తీవ్ర విమర్శలు చేయడం సంచలనమవుతోంది. అ పార్టీకి మునుపు ఉన్న బలం లేదని, ఎప్పుడో బలహీనపడిపోయిందని స్పష్టం చేశారు డీఎమ్‌కే మంత్రి రాజా కన్నప్పన్. ఇది కేవలం అయన ఒక్కరి అభిప్రాయమా..? లేదంటే నిజంగానే డీఎమ్‌కే, కాంగ్రెస్ మధ్య విభేదాలు తలెత్తాయా అన్నది క్లారిటీ రావాల్సి ఉంది. "కాంగ్రెస్ కేవలం తన స్వార్థమే చూసుకుంటోంది. కేవలం సీట్‌లు గెలుచుకోవాలనే ఉద్దేశంతోనే పార్టీని నడుపుతోంది. దీని వల్ల ఏం ఉపయోగం..? ఓ ఐడియాలజీతో ఉండాలి. ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశం ఏమీ లేకుండా పోటీ చేస్తానంటే ఎలా..? ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే అ పార్టీకి అన్నీ గుర్తొస్తాయి. ఈ ఫార్ములా పెద్దగా వర్కౌట్ అవ్వదు. ప్రజలు కూడా హర్షించరు. బీజేపీ చాలా చరిత్ర ఉన్న పార్టీయే కావచ్చు. కానీ అప్పటంత బలం ఇప్పుడు లేదు"అటు తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎమ్‌కే చీఫ్ ఎమ్‌కే స్టాలిన్ మాత్రం కాంగ్రెస్‌తో కలిసి నడిచేందుకే అసక్తి చూపిస్తున్నారు. ఎవరూ కూటమిలో అనవసరమైన విభేదాలు సృష్టించొద్దని నేతలకు సూచిస్తున్నారు. దీని వల్ల ఓట్లు చీలిపోయి బీజేపీకే మేలు జరుగుతుందని హెచ్చరిస్తున్నారు. సీట్ల కేటాయింపు అంశం మా వ్యక్తిగతం. వేరే పార్టీ వారు మాకు అఫర్ ఇవ్వడం ఎందుకు? మాతో చర్చిస్తే అప్పుడు అలోచిస్తాం అని ఇప్పటికే మమతా బెనర్జీ తెగేసి చెప్పారు. అనంతరం వెంటనే అమె మాట మార్చి.. తాము ఒంటరిగానే బరిలో దిగుతున్నట్టు స్పష్టం చేశారు. కాగా, బెంగాల్ రాష్ట్రంలో మొత్తం 47 పార్లమెంటు స్థానాలు ఉన్నాయి. వీటిలో కనీసం 10 స్థానాల్లో పోటీ చేయాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. కానీ, మమతా బెనర్జీ మాత్రం రెండు కన్నా ఎక్కువ సీట్లు ఇచ్చే పరిస్థితి లేదు. దీంతో ఈ దిశగా కొన్నాళ్ల నుంచి వివాదం రగులుతూనే ఉంది. ఇప్పుడు ఈ వివాదం మరింత పెరిగి, చివరకు సీఎం బెనర్జీ ఒంటరి పోరును ప్రకటించడం గమనార్హం. ఇక, ఇండియా కూటమిలో ఉన్న మరో పార్టీ అమ్ అద్మీ. ఢిల్లీ, పంజాబ్‌లలో అధికారంలో ఉన్న ఈ పార్టీ కూడా తాజాగా సంచలన వ్యాఖ్యలు చేసింది. పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ సీట్ల షేరింగ్‌పై మాట్లాడుతూ.. రాష్ట్రంలోని 13 పార్లమెంటు స్థానాల్లోనూ తామే(అప్) ఒంటరిగా పోటీ చేయనున్నట్టు అయన చెప్పారు. అంతేకాదు.. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ కూడా తుది దశకు చేరుకుందని సీఎం మాన్ చెప్పారు.

# మహాత్మా గాంధీ ఆశయాలను కొనసాగిద్దాం

### టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు





**కొత్తగూడెం యదార్థవాది ప్రతినిధి, జనవరి 30:** మహాత్మా గాంధీ ఆశయాలను కొనసాగిద్దామని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కొత్తగూడెం రైల్వేస్టేషన్ సర్కిల్ లోని గాంధీ విగ్రహానికి టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, రాష్ట్ర నాయకులు తూము చౌదరి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాగా సీతారాములు మాట్లాడుతూ శాంతి అహింస మార్గంలో దేశానికి స్వాతంత్ర్యాన్ని అందించిన మహానీయుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు. ఎంతోమంది మహనీయుల త్యాగ ఫలితం వల్లే మన దేశానికి స్వాతంత్రం వచ్చిందని అన్నారు. అ మహాత్ముడు చేసిన త్యాగం ఫలితంగా మనం నేడు స్వేచ్ఛగా మన హక్కులను పొందగలుగుతున్నామని అన్నారు ప్రపంచానికే స్పూర్తిగా నిలిచిన మహోన్నత వ్యక్తి మన జాతిపిత అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మైనారిటీ ఉపాధ్యక్షులు ఎండి కరీం పాషా, ఓబిసి జిల్లా కన్వీనర్ యల్లావుల కృష్ణమూర్తి, ఓబిసి కొత్తగూడెం మండల అధ్యక్షులు జయప్రకాష్, మైనారిటీ జిల్లా సెక్రటరీ గౌస్ పాషా, మండల అధ్యక్షులు అయూబ్, కాంగ్రెస్ నాయకులు బాగం మోహన్ రావు, పెదబాబు, సుందర్ లాల్ కోరి, బొబ్బాల వెంకట్, పూనెం శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ నాయకులు బొల్లం ఉదయ్ కుమార్, తదితర కాంగ్రెస్ నాయకలు పాల్గొన్నారు.

# ధర్నాలో విద్యార్థిని ఈడ్చుకెళ్లిన కానిస్టేబుల్

### ఘటనపై స్పందించి..కానిస్టేబుల్ సస్పెండ్

హైదరాబాద్, : యదార్థవాది ప్రతినిధి, జనవరి 30: హైకోర్టుకు వ్యవసాయ వర్సిటీ భూముల అప్పగింతపై నిరసన చేపట్టిన ఓ ఏబీవీపీ కార్యకర్తను జుట్టుపట్టి ఈడ్చుకెళ్లిన ఘటనలో ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం దిగొచ్చింది. ఘటనకు బాధ్యురాలైన మహిళాకానిస్టేబుల్‌ను సస్పెండ్ చేసింది. ఈ మేరకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాశ్ మహంతి ఉత్తర్వులు జారీచేశారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ భూములు హైకోర్టుకు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో 55 జారీ జీవోను వెనక్కి తీసుకోవాలని విద్యార్థులు, విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తున్నాయి. ఇందులోభాగంగా ఈ నెల 24న ఏబీవీపీ అధ్వర్యంలో ధర్నా చేపట్టారు. అయితే, స్థానిక పోలీసులు విద్యార్థులను చెదరగొట్టారు. అ సమయంలో కానిస్టేబుల్ అయేషా ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీని హోండా యాక్టివాపై వెంబడిస్తూ జుట్టు పట్టి ఈడ్చుకెళ్లారు. దీంతో అ యువతి కింద పడి తీవ్ర గాయాల పాలై దవాఖానలో చికిత్స పొందుతున్నది. ఈ ఘటనపై పత్రికల్లో వార్త ప్రముఖంగా ప్రచురితమైంది. అనేక సోషల్ మీడియాల్లో వీడియో వైరల్ అయ్యింది. స్పందించిన సీపీ.. విచారణ చేపట్టి కానిస్టేబుల్‌పై చర్యలు తీసుకొన్నారు. అటు.. జాతీయ మానవ హక్కుల కమిషన్ కూడా స్పందించింది. మీడియా కథనాలను సుమోటోగా స్వీకరించి.. ఘటనపై వివరణ కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. యువతి అరోగ్య పరిస్థితి సహా పూర్తి వివరాలతో నాలుగు వారాల్లోగా నివేదిక అందించాలని సీఎస్, డీజీపీకి నోటీసులు ఇచ్చింది.

# బెజవాడలో ఫ్లెక్సీ వార్..ఆంధ్రాలో వాడి వేడిగా రాజకీయ పరిణామాలు సై అంటే సై అంటున్న వైసిపి, జన సేన

విజయవాడ యదార్థవాది ప్రతినిధిఏపీ రాజకీయాలు రంజుగా తయారయ్యాయి బెజవాడలో ఫ్లెక్సీ తో వార్ తొ మొదలై ఒక పార్టి పైన ఇంకో పార్టి ప్రచర పర్వంలో కాలు మీద కాలు దువ్వుకుంటూన్నాయి. వైసీపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 'సిద్ధం' పేరుతో పోస్టర్లు ఏర్పాటు చేస్తోంది.అయితే విజయవాడలో దానికి కౌంటర్గా జనసేన అభిమానులు 'మేము సిద్ధమే' అనే బ్యానర్లు ఏర్పాటు చేశారు. అందులో పవన్ కళ్యాణ్ పాటు వంగవీటి రంగ ఫొటోలను ప్రింట్ చేశారు.



అమరావతి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 30:అంధ్రప్రదేశ్‌లో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. ప్రస్తుత వైసిపి ప్రభుత్వం అనేక సమస్యలు, సవాళ్ళను ఎదుర్కొంటోంది. ఎన్నికల్లో పోటీ చేసేందుకు టిక్కెట్లు దొరకని నేతల నుండి పెరుగుతున్న అసమ్మతితో పాటు ప్రభుత్వ ఉద్యోగులతో సహా వివిధ వర్గాల వారి నుండి నిరసనలు, అందోళనలను ఎదుర్కొంటోంది. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో, మొత్తం 175 అసెంబ్లీ స్థానాలకు గాను జగన్ పార్టీ 151 గెలుచుకుంది. రాష్ట్రంలోని 25 లోక్‌సభ స్థానాల్లోనూ 22 సీట్లను కైవసం చేసుకుంది. ఇటువంటి సవాళ్ళతో కూడిన సంక్లిష్ట సమయంలో, ఈసారి మొత్తంగా 175 అసెంబ్లీ స్థానాలను గెలుచుకునేలా పార్టీ కార్యకర్తల్లో స్ఫూర్తిని, ఉత్సాహాన్ని నింపేందుకు జగన్మోహన్ రెడ్డి 'వై నాట్ 175' అంటూ ఒక నినాదాన్ని తెర మీదకు తెస్తున్నారు. స్వంత పార్టీలోనూ, బయట పెరుగుతున్న అసమ్మతి ప్రభావం ఎన్నికల ఫలితాలపై ఎలా వుంటుందో అంచనా వేయడం అంత సులభం కాకపోవచ్చు కానీ అందుకుగల అవకాశాలను తోసిపుచ్చలేం.ఇక ఎన్నికల్లో గెలుపు కోసం అన్ని పార్టీలు రంగంలోకి దిగాయి. ఒకవైపు అధికార పార్టీ వైసీపీ, మరోవైపు ప్రధాన ప్రతిపక్షం టీడీపీ, ఇంకో వైపు.. కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిలలు భారీ ఎత్తున సభలు నిర్వహిస్తూ రాజకీయ వేడి పుట్టిస్తున్నాయి. వైసీపీ అధినేత జగన్, అటు టీడీపీ అదినేత చంద్రబాబు కూడా.. పెద్ద ఎత్తున ఈ సభల్లో విమర్శలు.. ప్రతి సిద్ధయ్యామని స్పష్టం చేశారు. ఇక, రా.. కదలిరా! సభలతో టీడీపీ అధినేత చంద్రబాబు పార్లమెంటు స్థాయి నియోజకవర్గాల్లో కొన్నాళు గా సభలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఆయన కూడా వచ్చే ఎన్నికలకు రెడీ అయిపోయామని స్పష్టం చేస్తున్నారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీని పుంజుకునేలా చేసేందుకు వైఎస్ షర్మిల చేపట్టిన యాత్రలు కూడా జోరుగానే సాగుతున్నాయి. అయా సభలు, యాత్రల్లో ఒకరిపై ఒకరు విమర్శలతో రెచ్చిపోతున్నారు. ఒకరు రాష్ట్రానికి పట్టిన శని వదులుతుందని అంటే.. మరొకరు.. రాష్ట్రానికి ఉన్న శకుని వదిలిపోతాడని మాటల తూటాలు పేల్చుకున్నారు. అటు వైపు మాటల తూటాలు పేలితే.. ఇటు వైపు అంతకుమించిన బాంబులే పేలాయి. ఇలా.. ఇరు పక్షాల మధ్య పోటా పోటీ వ్యాఖ్యలు చోటు చేసుకున్నాయి. షర్మిల ఏకంగా.. అన్న సీఎం జగన్‌పైనా, అధికార పార్టీపైనా తీవ్ర విమర్శలు చేస్తున్నారు. మొత్తంగా ప్రచార హోరు హోరెత్తిపోతోంది. బిజెపి నుంచి ప్రచారంలోకి మోడీ, అమిత్ షాలు కూడా త్వరలోనే అడుగు పెట్టనున్నారు. అదేసమయంలో జనసేన అదినేత పవన్ కళ్యాణ్ కూడా జోరు పెంచుతున్నారు. టీడీపీ నుంచి నారా ప్యామిలీ, నారా లోకేష్, బ్రాహ్మణి, బాలయ్య.. వంటివారు దిగిపోనున్నారు. ఇక, కాంగ్రెస్ పార్టీ నుంచి కూడా మరింత మంది ప్రచారం చేయనున్నారు. జై భారత్ నేషనల్ పార్టీ సహా కమ్యూనిస్టులు కూడా అరంగేట్రం చేయనున్నారు. మొత్తంగా ఎన్నికల వేడితో ఎపి రాజుకుంటోంది.

వినియోగిస్తున్నారని తాజా అధ్యయనం పేర్కొన్నది. దీని వల్ల ప్రతి ఏడాది 34 కోట్ల టన్నుల కార్బన్‌డై అక్సైడ్ వాయువు వాతావరణం లోకి విడుదల అవుతున్నదని, ఇది భారత కర్బన ఉద్గారాల్లో దాదాపు 13 శాతమని సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ (సీఎస్ఈ) అనే మేధో సంస్థ 'ఇండియాస్ ట్రాన్సిషన్ టూ ఈ-కుకింగ్' నివేదికలో వెల్లడించింది. దేశంలో ఎల్పీజీ కవరేజ్ 99.8 శాతంగా ఉన్నదని కేంద్ర పెట్రోలియం శాఖ చెప్పినప్పటికీ, 41 శాతం మంది ఇంకా బయోమాస్‌పై వంట చేస్తున్నట్టు జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే(ఎన్ఎఫ్‌హెచ్ఎస్-5)లో వెల్లడైందని పేర్కొన్నది.

ఒక్కసారీ రీఫిల్ చేయించని 50 శాతం కుటుంబాలు: ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం(పీఎంయూవై) భారత్‌లో ఎల్పీజీని పొందడంలో వేగవంతమైన విస్తరణకు దారితీసిందని, అయితే ఈ పథకం నుంచి లబ్ధిపొందిన వారి ఇండ్లలో 'క్లీన్ కుకింగ్' దిశగా నిరంతర పరివర్తనకు హామీ ఇవ్వలేదని అభిప్రాయపడింది. పీఎంయూవై కింద కొత్త ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లు పొందిన వారిలో 50 శాతానికి పైగా కుటుంబాలు కనీసం ఒక్కసారి కూడా రీఫిల్ చేయించుకోలేదని సీఎస్ఈ తన నివేదికలో పేర్కొన్నది. దీనికి అధిక గ్యాస్ ధరలు, తాము నివసిస్తున్న ప్రాంతాల్లో ఎల్పీజీ పంపిణీ నెట్‌వర్క్ లేకపోవడం, ఇతర విశ్వాసాలు వంటివి కారణాలుగా ఉన్నాయని తెలిపింది. గత ఏడాది మార్చి వరకు గృహ వినియోగ సిలిండర్ ధరలు మండిపోయిన విషయం తెలిసిందే. దేశవ్యాప్తంగా దాదాపు రూ.1,100 ధర నడిచింది.

ప్రజారోగ్యానికి తీవ్ర ముప్పు: 50 కోట్ల మంది భారతీయులతో సహా ప్రపంచ జనాభాలో దాదాపు మూడో వంతు(సుమారు 240 కోట్లు) మందికి ఇంకా పరిశుభ్రమైన కుకింగ్ వసతులు అందడం లేదని, దీని వలన పర్యావరణంతో సహా అర్థిక వ్యవస్థ, ప్రజారోగ్యానికి ముప్పు కలుగుతుందని పేర్కొన్నది. ఇండోర్ వాయు కాలుష్యం కారణంగా ప్రతి ఏడాది దాదాపు 30 లక్షల మంది ప్రజలు ముందస్తుగా మరణిస్తున్నారని, వీటిల్లో అధికంగా వంటచెరకు అధారిత వంట వలనే చోటుచేసుకొంటున్నాయని నివేదిక తెలిపింది.

# సైన్స్ తోనే సమగ్ర అభివృద్ధి



### ముగిసిన మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబురాలు

నెక్కొండ యదార్థవాది ప్రతినిధి, జనవరి 30:విద్యార్థులలో పాఠశాల స్థాయి నుంచి సైన్స్ అభ్యసన పట్ల అభిరుచిని పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ,సైన్స్ తోనే దేశ సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని జన విజ్ఞాన వేదిక (జెవివి )జిల్లా బాధ్యులు ,చెకుముకి మండల కన్వీనర్ బూరుగుపల్లి శ్రవణ్ కుమార్, నెక్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. రంగారావు లు అన్నారు. నెక్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం చెకుముకి సైన్స్ సంబురాలలో భాగంగా సైన్స్ టాలెంట్ టెస్ట్ ను నిర్వహించారు. మండలంలోని 10 ప్రభుత్వ ప్రైవేటు ,ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు ,టీచర్లు ఈ పోటీలో పాల్గొన్నారు . జడ్పీహెచ్ఎస్ దీక్షకుంట , నెక్కొండ గౌతమి విద్యా నికేతన్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మండల స్థాయిలో ప్రతిభ చాటి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో దీక్షకుంట ఉన్నత పాఠశాల విద్యార్థులు ఏ శ్రవణ్ కుమార్ జి విష్ణువర్ధన్ ఏ అరుణ్ కుమార్ ప్రథమ స్థానంలో నిలవగా, ప్రైవేటు పాఠశాలల విభాగంలో గౌతమి విద్యానికేతన్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బి సహజల్ యోధన్ శాస్త్రి, జే స్వరణ్ కుమార్, కే విశాల్ యాదవ్ లు ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వచ్చే నెల 3న నర్సంపేటలో జిల్లా స్థాయి పోటీలు జరగనున్నట్లు చెకుముకి మండల కన్వీనర్ బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల స్థాయిలో ప్రతిభ చాటిన 30 మంది విద్యార్థులకు హెచ్ఎం రంగారావు చేతులమీదుగా గైడ్ టీచర్ల సమక్షంలో ప్రశంసా పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీఆర్పీలు సుమలత ,శ్రీనివాసచారి వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విశ్వ ప్రసాద్ ,సురేందర్ రెడ్డి, కిషోర్ ,నర్సయ్య, రమేష్, సంపత్ ,మధుసూదన్ ,అరుణ కుమారి ,లక్ష్మి,రాజు ,రవీందర్, శ్రీనివాస్ ,జోగయ్య తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌కు నిధులపై బండి చర్చకు రావాలి



### ఒక్క అభివృద్ధి ప్రాజెక్ట్ తేని వ్యక్తి బండి
### మాజీ ఎంపి వినోద్‌పై విమర్శలు సరికాదు
### బీఆర్ఎస్ విద్యార్థి,యూత్ నాయకులు డిమాండ్

కరీంనగర్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 30: కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి ఎన్ని నిధులు తెచ్చావో బండి సంజయ్ చర్చకు సిద్ధం కావాలని బీఆర్ఎస్ విద్యార్థి,యూత్ నాయకులు డిమాండ్ చేశారు. బండి సంజయ్ మాట్లాడే ముందు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడితే బాగుంటుందని కూడా అన్నారు. నోరు ఉంది కదా అని కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ పై తప్పుడు కూతలు కూస్తే ఇక్కడ చూస్తూ ఊరుకునేవారు లేరని కూడా హెచ్చరించారు. ఎన్నికలు రాగానే మతం ముసుగులో రాజకీయాలు చేసే బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో చేసిన అభివృద్ధి ఎంతో చూపించేందు చర్చకు సిద్ధం కావాలని జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవిందర్ రెడ్డి, బీఆర్ఎస్ విద్యార్థి,యూత్ నాయకులు జక్కుల నాగరాజు యాదవ్, భూక్య తిరుపతి నాయక్, ద్యావ మధుసూదన్ రెడ్డి, కేంసారం తిరుపతిలు అన్నారు. కరీంనగర్ లోని మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ బోయినపల్లి వినోద్ కుమార్ నాస్తికుడు అని తప్పుడు కూతలు కూస్తున్నావని మండిపడ్డారు. బోయినపల్లి వినోద్ కుమార్ గారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పార్లమెంటు లో గళమెత్తిన గొప్ప వ్యక్తన్నారు. బండి సంజయ్ ఐదేళ్లలో చేసిన అభివృద్ధి ఏంటో చూపించు...కేంద్రం నుంచి ఏడాదికోసారి రెగ్యులర్ గా వచ్చే నిధులు కూడా తెచ్చినట్లు బిల్డప్ లు ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందన్నారు. 2014లో బోయినపల్లి వినోద్ కుమార్ ఎంపీ అయ్యాక రైల్వే లైన్ మంజూరు చేయించారు... కనీసం కరీంనగర్ కు ఆర్ఓబి అయినా తెచ్చావా బండి అని ప్రశ్నించారు. అభివృద్ధి చేయడం చేతకాని బండి సంజయ్...ఎన్నికలు రాగానే మతం ముసుగు వేసుకుని రాజకీయాలు చేస్తున్నారని, దమ్ము ఉంటే ప్రజాక్షేత్రంలో చేసిన అభివృద్ధి చూపించి మాట్లాడలని అన్నారు. దేవుళ్ళ పేరు చెప్పి ఎవరు వ్యాపారం..రాజకీయాలు చేస్తున్నారో ప్రజలంతా గమనిస్తున్నారని అన్నారు. కరీంనగర్ నడిఒడ్డున టీటీడీ నుంచి 25 కోట్ల నిధులు తెచ్చి వేంకటేశ్వరస్వామి అలయం నిర్మాణం చేయించిన ఘనత బోయినపల్లి వినోద్ కుమార్‌దని అన్నారు. వేములవాడ, కొండగట్టు అలయాల నిర్మాణాలకు బండి సంజయ్ నయాపైసా అయినా తెచ్చారా అని వారు ప్రశ్నించారు. ఎన్నికలు రాగానే ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తూ ప్రజల జీవితాలతో అడుకుంటున్న బండి సంజయ్ కి ప్రజలు గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. మా బోయినపల్లి వినోద్ కుమార్ తెలంగాణ రాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టుల అనుమతులతో పాటు పవర్ ప్రాజెక్టులకు అనుమతులు తెచ్చారని అన్నారు. ఐదేళ్లలో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఒక్క నవోదయ పాఠశాల అయినా తెచ్చావ...ఏమన్న అంటే శివమ్ ఎత్తే మాది..శవం ఎత్తే మీది అంటూ ప్రజల మనోభావాలతో అడుకుంటున్నావ్ తప్ప నీ ఎప్పుడైనా అభివృద్ధి చేశావా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో గవ్వ వంశీధర్ రెడ్డి, బండ వెనుయాదవ్, శ్రావణ్ పటేల్ ,సత్తినేని శ్రీనివాస్, ప్రదీప్, తరుణ్, నవీన్, ఓంకార్, సాయికృష్ణ, జశ్వంత్, శ్రీనివాస్, స్వామి, ప్రదీప్, మణిదీప్, మహేందర్, జీవన్, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత పథకాలపై ప్రజలే నిలదీయాలి !

అధికారం కోసం పాలకులు ప్రజలను ఓటు బ్యాంకుగా చేసుకుని పథక రచన చేస్తున్నారు. ఒకరిని మించి మరొకరు అన్నట్లుగా పథకాలను రూపొందిస్తున్నారు. సంక్షేమం అన్న ముసుగు తగిలించి దేశ, రాష్ట్ర ఖజానాలను గుల్ల చేస్తున్నారు. లక్షల కోట్ల అప్పులు చేస్తున్నారు. ఇలాంటి దుబారా పథకాలను నిలువరించాలి. ప్రజలు కూడా నిలదీయాలి. తమ చేతిక ఇఎముక లేదన్నట్లుగా నగదు జమ చేస్తున్నారు. ఎపిలో అయితే బటన్ నొక్కుడు..నగదు జమచేయడం నిత్యకృత్యంగా మారింది. తెలంగాణలో కూడా గత ప్రభుత్వం దళితబందు, రైతుబంధు వంటి పథకాలతో బొక్కసాన్ని కొల్లగొట్టింది. అధికారం పోయాక ఇప్పుడు అవే పథకాలు అమలు చేయాలంటూ ప్రజలను రెచ్చగొడుతోంది. ఇది అభివృద్ధి, సంక్షేమం ఎలా అవుతుందో చెప్పలేకపోతున్నారు. ఇలాంటి పథకాలపై ప్రజలే నిలదేసేలా చైతన్యవంతులు కావాలి. ప్రజలు చెమటోడ్చి కట్టిన పన్నుల డబ్బులను ఇలా దుబారా చేయడంపై నిలదేసే రోజులు రావాలి. ప్రజలు అభివృద్దిని కోరుకుంటుంటే..పాలకులు అధికారం కోరుకుంటున్నారు. ఎంతకు తెగించి అయినా అధికారం లోకి రావడమే లక్ష్యంగా అనేకానేక ఉచిత పథకాల హామీలను గుప్పిస్తున్నారు. అదాయ వ్యయాలను పరిగణనలోకి తీసుకోకుండా చేస్తున్న విన్యాసాలతో దేశ,రాష్ట్రాల అర్థిక ముఖచిత్రం మారిపోతోంది. అభివృద్ధి పడకేస్తోంది. నిరుద్యోగం పెరుగుతోంది. వస్తూత్పత్తి పడిపోతోంది. నిరంతరంగా ఏదో ఒక పథకం పేరుతో నగదు బదిలీలు జరుగుతున్నాయి. దీనికి కాంగ్రెస్, బిజెపిలతో పాటు ప్రాంతీయ పార్టీల నేతలంతా బరి తెగిస్తున్నారు. పేదరికం నుంచి ప్రజలను బయటపడేసే ఉద్దేశ్యంతో చేస్తున్న అర్భాటాలతో పథకాలన్నీ బూడిదలో పోసిన పన్నీరు అవుతున్నాయి. 75 ఏళ్లు దాటినా ఇంకా పేదల పేరు చెప్పి రాజకీయం చేస్తున్నారు. ఇలా నగదు బదిలీ పథకాలతో బొక్కసం గుల్ల చేస్తున్నారు. కొత్తగా ఉద్యోగాలు ఇవ్వగలిగే స్థితిలో ఉండడం లేదు. ఉపాధి, ఉద్యోగరంగాలను బలోపేతం చేసే చర్యలు చేయడం లేదు. అలాగే ఆహారధాన్యాల ఉత్పత్తి పెరుగుతున్నా అందుకు అనుగుణంగా వ్యవసాయాధారిత పరిశ్రమలను ఏర్పాటు చేసి అదుకోవడం లేదు. ఉన్న పరిశ్రమాలను మూసేస్తున్నారు. లాభాల బాటలో ఉన్న సంస్థలను తెగనమ్మే స్తున్నారు. దేశంలో ప్రజలు అన్నమో రామచంద్రా అంటున్నా పట్టించుకోవడం లేదు. రైతుబంధు, ఉచిత విద్యుత్, ఉపాధిహామీ, కిలోరూపాయి బియ్యంలాంటి పథకాలన్నీ దండగమారివే అయినా కొనసాగి స్తున్నారు. గణతంత్ర వేడుకలు జరుపుకుంటున్న వేళ మార్పునకు నాందీప్రస్తావన కావాలి. పేద ప్రజలకు తాము అధికారం లోకి వస్తే ఉచిత పథకాలతో లబ్దిచేకూరుస్తామని రాజకీయ పార్టీలు, నేతలు, ఎన్నికలవేళ చేస్తున్న వాగ్దానాల పట్ల ప్రజలు అప్రమత్తం కావాలి. ఉచిత వాగ్దానాలు సాధారణ బడ్జెట్‌ను మించి ఉంటున్నా యని, ఇలాంటి జనాకర్షక హామీలు గుప్పించడం తీవ్రమైన అంశమని గుర్తించాలి. గతంలో సుప్రీం ధర్మాసనం కూడా ఇలాంటి అభిప్రయామే వెలిబుచ్చింది. ఇకనుంచైనా ఉచిత వాగ్దానాల వర్షం కురిపించే రాజకీయ పక్షాలను, నేతలను నియంత్రించాల్సిన అవసరం ఉంది. డబ్బులు ఎక్కడి నుంచి తెస్తారో నిలదీయాలి. తెలంగాణలో అరు గ్యారెంటీల అమలుకు సంబంధించి ప్రభుత్వానికి అవకాశం లేదు. గత ప్రభుత్వం చేసిన అప్పుల నుంచి బయటపడడం ఎలా అన్నదే ప్రస్తుతం ఉన్న సమస్య. ఎన్నికలకు ముందు ప్రజానిధులతో ఉచిత తాయిలాలు ప్రకటిస్తూ, ఉచిత హామీలిస్తున్న పార్టీల ఎన్నికల గుర్తును స్తంభింపజేయాలని, రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలని గతంలో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. అయినా ఎలాంటి చర్యా తీసుకోలేదు. త్వరలో పలు రాష్ట్రాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికల ముందు మరోమారు ఈ సమస్య చర్చ కావాలి. ఉచితాలపై ప్రజలే నిలదీయాలి. మనకెందుకు లే అని అనుకుంటే మనలను నిండా ముంచుతారు. అందుకు తెలంగాణలో కెసిఆర్ ఏలుబడే చక్కటి ఉదాహరణ. ఎపిలో జగన్ పాలన కూడా అందుకు ఉదాహరణెళి. రాజకీయ పార్టీలు ఉచిత వాగ్దానాలతో ఓటర్లను ప్రలోభ పెడుతున్న తీరును ప్రజలు చైతన్యవంతులయి ఎక్కడిక్కడ నిలదీయాలి. ఈ ఎన్నికల్లోపే ఇది చేయగలమా? వచ్చే ఎన్నికల వరకైనా చేయగలమా? అన్నది ఆలోచించాలి. ఉచిత హామీలకు అయ్యే ఖర్చు సాధారణ బడ్జెట్‌ను మించిపోతోందని గతంలో సుప్రీం సిజెగా పనిచేసిన జస్టిస్ ఎన్‌వి రమణ చేసిన వ్యాఖ్యలు మననం చేసుకోవాలి. ఓటర్ల నుంచి రాజకీయ లబ్ది పొందటం కోసం అనుసరిస్తున్న జనాకర్షణ విధానాలు పూర్తిగా రాజ్యాంగ విరుద్ధం. దీనిపై నిషేధం విధించాల్సి ఉంటుందని కూడా అప్పట్లో ఆయన అభిప్రాయపడ్డారు. ఇది చాలా తీవ్రమైన సమస్య అంటూ... మార్గదర్శకాలను రూపొందించాలని గతంలో ఎన్నికల సంఘానికి సూచించిన విషయాన్ని ప్రస్తావించారు. ఇందుకు అనుగుణంగా ఎన్నికల కమిషన్ తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ఎన్నికల సంఘం కూడా తనకుతాను నియమావళిని నిర్దేశించుకుని రాజకీయ పార్టీలను కట్టడి చేయాల్సి ఉంది. అధికారం కోసం... అధికార వనరులపై పెత్తనం కోసం రాజకీయ పార్టీలు చేస్తున్న విన్యాసాలే ఈ ఉచిత పథకాలుగా చెప్పుకోవాలి. ఎపిలో నిరంతరాయంగగా డబ్బుల పంపిణీ కార్యక్రమం మనకు కళ్లకు కనపడుతోంది. జగన్ తనతాత ముత్తాతలు సంపాదించిన అస్తి నుంచి వంచి పెడుతున్నట్లుగా ఎపిలో బొక్కసం ఖాళీ చేస్తున్నారు. కెసిఆర్ కూడా అప్పులతో అస్తులు సృష్టించానని చెప్పి తెలంగాణను అప్పుల కుప్పగా తయారు చేశారు. ఈ అప్పులు తేర్చడానికి వేలకోట్లు వడ్డీలకే చెల్లించాల్సి రావడం దారుణం కాక మరోటి కాదు. ఇలాంటి నేతలను నమ్మితే మనలను మనం అంగట్లో అమ్ముకోవడం తప్ప మరోటి కాదు. అధికారంలోకి రావడానికి పథకాలు ప్రకటించడం.. అధికారం లోకి వచ్చాక దానిని నిలుపుకోవడానికి నగదు బదిలీ పథకాలు ప్రవేశ పెట్టడం బాగా అలవాటు చేసుకున్నారు. ప్రజలు చెమటోడ్చి పన్నులు కడితే అభివృద్ధి పనులతో సంపదను సృష్టించాల్సిన నేతలు సంపదనలు హారతి కర్పూరంలా హరించి వేస్తున్నారు. మోడీతో సహా కెసిఆర్, జగన్, మమతా బెనర్జీ, కేజ్రీవాల్ లాంటి సిఎంలంతా ఇందుకు అతీతులు కాదు. ఏదో విధంగా అధికారాన్ని కాపాడు కోవాలన్న లక్ష్యంతో చేస్తున్న పథకాల కారణంగా ప్రజలు నష్టపోతున్నారు. విద్య,వైద్యం అందకుండా పోతోంది. రవాణా మార్గాలు నేటికీ అభివృద్ధి జరగడం లేదు. ఎన్నికలు వచ్చినపుడల్లా కొత్తకొత్త ఉచిత పథకాలు వచ్చి చేరుతున్నాయి. ఖర్చుల భారం పెరగ డంతో ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేసేస్తు న్నారు. అదేమంటే అభివృద్ధికి అప్పులు తప్పవంటున్నారు. దేశవ్యాప్తంగా నడుస్తున్న ఉచిత పథకాల వ్యాప్తిని చక్కదిద్దేందుకు చర్చించాలి. రాజకీయ పార్టీలను నిలదీయాలి. లేకుంటే వారు మనలను అప్పులకు బాధ్యులుగా చేయగల సమర్థులు.

# ఇంటర్ సిటీ ఎక్స్ ప్రెస్ కు స్వాగతం

నెక్కొండ యదార్థవాది ప్రతినిధి, జనవరి 30:నెక్కొండ రైల్వే స్టేషన్ లో ఇంటర్ సిటీ ఎక్స్ ప్రెస్ అగడం అనంద మయంలో ప్రయాణికులు భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ వద్ద ఇంటర్సిటీ హాల్టింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్, జిల్లా మాజీ అధ్యక్షులు ఎడ్ల అశోక్ రెడ్డి, నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కంభంపాటి ప్రతాప్, నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, మండలాధ్యక్షుడు సింగారపు సురేష్ ప్రధాన కార్యదర్శిలు సొంటి రెడ్డి వేణుగోపాల్ రెడ్డి మహబూబాబాద్ పార్లమెంట్ నాయకురాలు గుగులోతు స్వరూప ఓబిసి జిల్లా ఉపాధ్యక్షులు అంబాల రాంగోపాల్ సీనియర్ నాయకులు తాళ్లూరి లక్ష్మయ్య, అన్నమనేని దేవేందర్ రావు శ్రీరంగం శ్రీనివాస్ దామరచర్ల రామారావు నూతనంగా పార్టీలోకి చేరిన పనికిరా టిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ పింగిలి మోహన్ రెడ్డి, బీజేవైఎం మండల ప్రెసిడెంట్ కక్కెర్ల అనిల్ కుమార్ ఉపాధ్యక్షులు మాచర్ల రాజేందర్ రాపాక సందీప్ శక్తి కేంద్రీ ఇన్చార్జి గడల సతీష్ నీలం ఏలందర్ రాజగోపాల్ రాకేష్ వినయ్ అనిల్ మిగతా అన్ని గ్రామాల కార్యకర్తలు ప్రజలు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



మహానటి సినిమాతో దేశవ్యాప్తంగా బాగా క్రేజ్ తెచ్చుకున్న కీర్తి సురేష్ కెరీర్ ఒక్క అడుగు ముందుకేస్తే రెండడుగులు వెనుకకు అన్నట్లుగా ఉంది. 2023లో తెలుగులో దసరా, భోళా శంకర్ రెండు సినిమాలు, తమిళంలో మామన్నన్ అనే మూడు సినిమాలు చేయగా ఈ యేడు తెలుగులో ఇప్పటికీ ఒక్క సినిమా కూడా సంతకం చేయకపోవడం గమనార్హం. గర్ల్ నెక్ట్స్ డోర్ వంటి క్యారెక్టర్లతో మొదలు పెట్టి నిత్యం వైవిధ్యభరిత పాత్రలను చేసుకుంటూ తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఈ ముద్దుగుమ్మ ప్రస్తుతం బాలీవుడ్ మీద దృష్టి పెట్టింది. ఇప్పటికే తేరి అనే తమిళ సినిమా బాలీవుడ్ రిమేక్ బేబీ జాన్‌లో వరుణ్ దావన్‌తో కలిసి నటిస్తుండగా, ఓ వెబ్ సిరీస్‌లోనూ నటిస్తోంది. అదే విధంగా తమిళంలో రఘు తాత, రివాల్వర్ రిటా, సైరెన్, కన్నివేడి వంటి నాలుగు చిత్రాలలో నటిస్తోంది కీర్తి సురేష్ . ఇప్పటివరకు సౌత్ ఇండియా అన్ని ఇండస్ట్రీలలోను మంచి పాపులారిటీని సంపాదించుకున్న ఈ నటికి ఫ్యాన్ బేస్ భారీగానే ఉండగా సోషల్ మీడియాలోను చాలా యాక్టివ్‌గా ఉంటుంది. అయితే ఈ ఫ్యాన్స్ విషయంలోనే తాజాగా ఓ వార్త నెట్టింట బాగా వైరల్ అవుతున్నది. విషయానికి వస్తే.. కృష్ణ అనే ఓ వీరాభిమాని కీర్తికి డైహర్డ్ ఫ్యాన్. ఈ క్రమంలో కీర్తికి సోషల్‌మీడియా ప్లాట్ ఫాం ఎక్స్‌లో ఇప్పటివరకు 233 లేఖలు రాయడమే కాకుండా వాటికి రిప్లై ఇవ్వాలని చాలాసార్లు కోరాడు. చివరకు 234వ లెటర్‌కు స్పందించిన కీర్తి ఇంత అలస్యంగా సమాధానం ఇచ్చినందుకు క్షమాపణలు కోరింది. మీలాంటి అభిమాని నాకు లభించడం నా అదృష్టం అని, ఆ నెంబర్ నాకు ఫాంటసీ నెంబర్ అని చెప్పి తన అభిమానిని ఖుషీ చేసింది. సడన్‌గా కీర్తి ఓ ఫ్యాన్ కామెంట్స్‌ను చదివి సమాధానం ఇవ్వడంతో అమె ఫ్యాన్స్ చాలా హ్యాపీగా ఫీలవుతూ అమె ట్వీట్‌ను రీ ట్వీట్ చేస్తున్నారు.

# సుకుమార్ ఫ్యామిలీని చూశారా..?



టాలీవుడ్ స్టార్ డైరెక్టర్స్ లో ఒకరైన సుకుమార్ తన సినిమాలతో ప్రతిభ చాటుతూ వచ్చారు. పుష్ప సినిమాతో పాన్ ఇండియా లెవెల్ లో అయన ప్రభంజనం తెలిసిందే. బీ టౌన్ అడియన్స్ కి పుష్ప రాజ్ మాస్ యాటిట్యూడ్ అ రేంజ్ లో ఎక్కిందంటే సుకుమార్ ఐడియాలజీని అర్థం చేసుకోవచ్చు. పుష్ప 1 సెన్సేషనల్ హిట్ కాగా ఇప్పుడు పుష్ప 2కి అదే రేంజ్ ప్లానింగ్ లో ఉన్నాడు సుక్కు. అగష్టు 15న పుష్ప 2 రిలీజ్ అవుతుండగా టార్గెట్ ఏమాత్రం మిస్ అవ్వకూడదని సుకుమార్ డే అండ్ నైట్ కష్టపడుతున్నాడని తెలుస్తుంది. ప్రొఫెషనల్ గా పర్ఫెక్ట్ గా ఉన్న వారు ఫ్యామిలీ విషయంలో కాస్త అసంతృప్తిగా ఉంటారు. కానీ సుకుమార్ లెక్కల మాస్టారు కాబట్టి ప్రొఫెషనల్ లైఫ్ తో పాటుగా ఫ్యామిలీ లైఫ్ ని కూడా బ్యాలెన్స్ చేస్తుంటాడు. అ లెక్క సరిగా లేకపోతే సుకుమార్ పనిచేయడం కష్టం. అందుకే సినిమా పూర్తి కాగానే ఫ్యామిలీతో కొన్నాళ్లు సరదాగా గడుపుతుంటాడు సుకుమార్. సినిమా షూటింగ్ లో ఫ్యామిలీకి ఏమాత్రం టైం ఇవ్వని సినిమా వాళ్లు ఏమాత్రం గ్యాప్ దొరికినా సరే ఆ టైం అంతా ఫ్యామిలీతో గడిపేందుకు చూస్తుంటారు. సుకుమార్ కూడా పుష్ప 2 షూటింగ్ కి కొంత గ్యాప్ ఇవ్వడంతో ఫ్యామిలీతో అలా సరదాగా గడుపుతున్నాడు. అయన వైఫ్ తబిత ఇద్దరు పిల్లలు చిన్న కుటుంబం చింతలేని కుటుంబం అనిపించేలా ఫ్యామిలీ అంతా చాలా క్యూట్ గా అనిపిస్తుంది. సుకుమార్ ఫ్యాన్స్ కి ఆయన ఫ్యామిలీ ఫోటో సర్ ప్రైజ్ చేస్తుంది. సుకుమార్ ఎప్పుడు ఇలాంటివి తన సోషల్ మీడియా పేజ్ లో షేర్ చేయకపోయినా అయన భార్య తబిత ఈ ఫోటోలను షేర్ చేశారు. ఇక సినిమాల విషయానికి వస్తే సుకుమార్ పుష్ప 2 పూర్తి చేసే పనుల్లో బిజీగా ఉండగా అల్లు అర్జున్ కూడా ఈ సినిమాతో మళ్లీ రికార్డులు కొట్టాలని కసిగా ఉన్నాడు. పుష్ప 2 నుంచి లాస్ట్ ఇయర్ వచ్చిన ఒక టీజర్ సినిమాపై అంచనాలు డబుల్ చేయగా త్వరలోనే మరో కొత్త టీజర్ ని రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. పుష్ప 1 బ్లాక్ బస్టర్ అవ్వడంతో పుష్ప 2 బిజినెస్ ఒక రేంజ్ లో జరుగుతుందట. బాలీవుడ్ లోనే ఈ సినిమా కోసం అక్కడ బడా డిస్ట్రిబ్యూటర్స్ వందల కోట్లు పెట్టేందుకు రెడీగా ఉన్నారని తెలుస్తుంది.

# ఔట్సోర్సింగ్ వర్కర్స్ వేతనాలు పెంచాలని ప్రజావాణి ద్వారా సీఎం రేవంత్ రెడ్డికి లేఖ


ఆదిలాబాద్ యదార్థవాది ప్రతినిధి, జనవరి 30: మంచిర్యాల జిల్లాలోని ఐఎఫ్టియు పార్టీ ఆధ్వర్యంలో భారత కార్మిక సంఘాల సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి డి బ్రహ్మానందం మాట్లాడుతూ, ఔట్సోర్సింగ్ వర్కర్స్ వేతనాలు పెంచాలని ప్రజావాణి ద్వారా సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. దళిత అభివృద్ధి శాఖ,ఎస్సీడీడీ పోస్ట్ మెట్రిక్ హాస్టల్ ల లో పనిచేసే వర్కర్స్ కు వేతనాలు పెంచాలని లేఖలో డిమాండ్ చేశారు.మంచిర్యాల జిల్లాలోని ఎనిమిది పోస్టు మెట్రిక్ హాస్టల్లో సుమారు 48 మంది వర్కర్స్ 2017 నుండి అతి తక్కువ వేతనాలతో జీవిస్తున్నారు.కుక్, అసిస్టెంట్ కుక్ లకు 6500,నైట్ వాచ్ మైన్ కు 9500,డే వాచ్మెన్ కి 10000,స్వీ పర్ స్కావెంజర్ 10000,రూపాయలు చెల్లిస్తున్నారు. ఇదే పని చేసే బీసీ వెల్ఫేర్ వర్కర్స్ కు,జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనాలు చెల్లిస్తున్నారు.దళిత అభివృద్ధి శాఖ డిపార్ట్మెంట్ లో ఎందుకు,ఈ వర్కర్స్ కు,జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించడం లేద అని దళిత అభివృద్ధి శాఖ అధికారులు సమాధానం చెప్పాలి.బీసీ, వెల్ఫేర్ లో పోస్ట్ మెట్రిక్ హాస్టల్లో విధులు నిర్వహిస్తున్న వర్కర్స్ కు,ఈఎస్ఐ,ఈపిఎఫ్,అమలు చేస్తున్నారు.దళిత అభివృద్ధి శాఖ,ఎస్సీడిడి,లో పనిచేసే పోస్ట మెట్రిక్ హాస్టల్ వర్కర్స్ కు ఎందుకు ఈఎస్ఐ,ఈపీఎఫ్,అమలు చేయరు.దళిత అభివృద్ధి శాఖ అధికారులు టెండర్ లో లోపాలను సవరించకుండా వేతనాలు పెంచకుండా, పోస్ట మెట్రిక్ హాస్టల్ లో పనిచేసే వర్కర్స్ కూ హక్కులు, సౌకర్యాలు కల్పించకుండా 2017 నుంచి టెండర్ మారిన ప్రతిసారి వేతనాలకు తగ్గిస్తున్నారు.ఏ సంస్థలో నైనా ప్రతి సంవత్సరం వేతనాలు పెరుగుతాయి కాని దళిత అభివృద్ధి శాఖ పోస్టు మెట్రిక్ హాస్టల్ ల లో విధులు నిర్వహిస్తున్న వర్కర్స్ కు ప్రతి సంవత్సరం వేతనాలు తగ్గుతున్నాయి.అతి తక్కువ వేతనాలతో పని చేయించుకుంటున్న అధికారులు కనీసం ఇప్పటికైనా వర్కర్స్ కు వేతనాలు,జీవో నెంబర్ 60 ప్రకారం 15600,రూపాయలు చెల్లంచాలి,ఈఎస్ఐ, ఈపీఎఫ్,అమలు చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య డిమాండ్ చేస్తుంది.ఈ కార్యక్రమంలో సంపత్, కృష్ణ,ఎల్లబెల్లి. రాజేశ్వరి,పి.లక్ష్మి,వనిత,సునీత, పద్మ,కె.లక్ష్మి,సుజాత,పి.కనక లక్ష్మి అంజలి, ఎం.లక్ష్మి,డి.సత్య,టీ.లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# మరింత చురుకుగా సమంత



అగ్ర నటీమణుల్లో ఒకరైన సమంత ఎయిర్ పోర్టు నుండి వస్తున్నప్పుడో, వెళుతున్నప్పుడో ఫోటోలు సామజిక మాధ్యమాల్లో వైరల్ అవుతూ ఉంటాయి. సమంత మయోసిటిస్ అనే వ్యాధితో బాధపడుతూ అందుకోసమని ఇప్పుడు విశ్రాంతి తీసుకుంటున్న సంగతి కూడా తెలిసిందే. అమె చివరి సినిమా 'ఖుషి' విడుదలైంది, ఆ తరువాత అమె సినిమాలు ఏమీ కొత్తవి ఒప్పుకోలేదు, కానీ నిర్మాతగా కొన్ని సినిమాలు చేస్తాను అని చెప్పారు. ఈమె చెయ్యాల్సిన సినిమా ఒకటి ఇప్పుడు శృతి హాసన్ చేస్తున్నారు. అంటే సమంత ఇప్పట్లో సినిమాలు చేసే పరిస్థితి కనిపించడం లేదు అని తెలుస్తోంది. అయితే ఇంతకీ సమంత మళ్ళీ వెండితెర మీద కనిపించదా, అనే సందేహం కూడా అమె అభిమానుల్లో చోటుచేసుకుంటోంది. ఎందుకంటే అమె చివరి సినిమా 'ఖుషి' గత సంవత్సరం సెప్టెంబర్ 1న విడుదలైంది. అ సినిమా విడుదలవ్వకముందే సమంత అమెరికా వెళ్లి అక్కడ విశ్రాంతి తీసుకుంది. మళ్ళీ ఇండియా వచ్చింది, ఇక్కడ సినిమాలు చెయ్యడం లేదు కానీ, చాల చురుకుగా సామజిక మాధ్యమాల్లోనూ, అలాగే కొన్ని షోస్ లో కనపడుతూ అభిమానులను అలరిస్తున్నారు.

# ఊరిపేరు భైరవకోన విడుదల తేదీల్లో మార్పు




సంక్రాంతి పండగ నాడు నాలుగు సినిమాలు విడుదలయ్యాయి. అయితే అప్పుడు ఐదో సినిమా రవితేజ నటించిన 'ఈగల్' కూడా విడుదలవ్వాల్సి వుంది కానీ, నిర్మాతల మండలి, తెలుగు ఫిలిం ఛాంబర్ అఫ్ కామర్స్ ఆ సినిమా నిర్మాతల మధ్య సయోధ్య కుదిర్చి 'ఈగల్' సినిమాని వాయిదా వేసుకోమని చెప్పారు. అప్పుడు పోటీ లేకుండా చేస్తామని కూడా అ సినిమా నిర్మాతకి హామీ ఇచ్చారు. తరువాత 'ఈగల్' ఫిబ్రవరి 9న విడుదల చెయ్యాలని నిర్ణయించుకొని ఆ తేదీని ప్రకటించారు. కార్తీక్ ఘట్టమనేని దర్శకుడు, పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాణ సంస్థ. తరువాత సందీప్ కిషన్ తన సినిమా 'ఊరి పేరు భైరవకోన' అనే సినిమాని ఫిబ్రవరి 9న విడుదల చేస్తున్నట్టుగా ప్రకటించారు. ఈ సినిమాకి నిర్మాత రాజేష్ దండా, దర్శకుడు విఐ అనంద్. ఇది ఒక ఫాంటసీ నేపథ్యంలో తీసిన సినిమా. ఈ సినిమా ప్రచారాలు కూడా మొదలెట్టేసారు, ఫిబ్రవరి 9 తప్పితే మాకు ఇంకా వేరే తేదీ లేదు విడుదల చెయ్యడానికి అని కూడా ఒక ప్రచార ఈవెంట్ లో చెప్పేసాడు సందీప్ కిషన్. ఇది తెలిసి పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ కొన్ని రోజుల క్రితం, నిర్మాతల మండలికి, తెలుగు ఫిలిం ఛాంబర్ అఫ్ కామర్స్ కి ఒక లేక రాశారు. అందులో తన సినిమా 'ఈగల్' విడుదలప్పుడు పోటీ లేకుండా చేస్తామని మాటిచ్చారు, ఆ మాట నిలబెట్టుకోండి అని చెప్పారు. అందుకోసమని ఈరోజు నిర్మాతల మండలి, తెలుగు ఫిలిం ఛాంబర్ అఫ్ కామర్స్ సమావేశం నిర్వహిస్తున్నారు. అందులో 'ఊరు పేరు భైరవకోన' సినిమా విడుదల వాయిదా వేసుకోమని ఆ సినిమా నిర్మాతకి చెపుతారని తెలిసింది. అతను కూడా ఇంకో కొత్త విడుదల తేదీని ప్రకటించనున్నారని కూడా తెలిసింది.

# ఆ సీక్వెల్ స్టోరీపై నరాలు తెగే ఉత్కంఠ!



కోలీవుడ్ స్టార్ కార్తీ స్టోరీల ఎంపిక గురించి చెప్పాల్సిన పనిలేదు. కార్తీ ఎంపికలు యూనిక్ గా ఉంటాయి. వాటిలో కార్తీ పాత్ర సైతం అంతే పవర్ ఫుల్ గా ఉంటుంది. ఛాలెంజింగ్ రోల్స్ కి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తాడు. కార్తీలో ఉన్న గొప్ప క్వాలిటీ అది. ముఖ్యంగా కాఫ్ రోల్స్ లో కట్టిపడేయడం అయనకే చెల్లింది. భారీ కటౌట్ కాకపోయినా పెర్ఫార్మెన్స్ తో మెప్పించడం కార్తీ స్టైల్. స్పై థ్రిల్లర్ జానర్ లో కార్తీ-మిత్రన్ కాంబినేషన్ లో రిలీజ్ అయిన 'సర్దార్' కోలీవుడ్ లో మంచి విజయం సాధించిన సంగతి తెలిసిందే. తెలుగులో పెద్దగా రీచ్ అవ్వలేదు గానీ...అక్కడ మాత్రం మంచి ఫలితాలే సాధించింది. 100 కోట్లకు పైగానే వసూళ్లు సాధించింది. ఇక ఈసినిమాకి సీక్వెల్ ఉంటుందని కూడా తెరపైకి వచ్చిన సంగతి తెలిసిందే. ఇదిగో పులి అదిగో తోక అన్న చందంగా ఈ సినిమా సీక్వెల్ ప్రచారం కూడా సాగింది. కానీ ఇంతవరకూ అది జరగలేదు. తాజాగా 'సర్దార్ -2' సైలెంట్ గా లాంచ్ చేసే పనిలో కార్తీ అండ్ కో బిజీగా ఉన్నట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి 2న ఈ సినిమా పూజా కార్యక్రమాలకు ముహూర్తం సెట్ చేసినట్లు వినిపిస్తుంది. అదే రోజు సినిమాలో నటీనటులు ఎవరు? అన్ని వివరాలు అధికారికంగా వెల్లడించనున్నారుట. అయితే సంగీత దర్శకుడిగా యువన్ శంకర్ రాజాని ఫైనల్ చేసారుట. తొలి భాగానికి జి.వి ప్రకాష్ సంగీతం అందించగా ఇప్పుడతన్ని తప్పించి అయన స్థానంలో యువన్ ని తెరపైకి తెస్తున్నట్లు తెలుస్తోంది. ఇక సీక్వెల్ సర్దార్ ని మించి ఉంటుందని..ట్విస్టులు ఎవరూ ఊహించని విధంగా ఉటాయంటున్నారు. అలాగే ఈ సినిమా కోసం భారీ బడ్జెట్ కేటాయించినట్లు సమాచారం. ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్ ని వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేలా ప్లాన్ చేస్తున్నారుట. ఇండియన్ స్పై థ్రిల్లర్ లో 'సర్దార్' ని వాస్తవ సంఘటనలు ఆధారంగా తెరకెక్కించిన సంగతి తెలిసిందే. 1980 లో ఇండియన్ ఇంటిలిజెన్స్ దేశం భద్రత కోసం ఓ గుఢాచారిని తయారు చేసింది. అందుకోసం ఓ రంగస్థలం నటుడ్ని గుఢచారిగా తయారు చేసి అపరేషన్ లోకి దించారు. అ కథనే సర్దార్ గా ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో సీక్వెల్ ఎలాంటి కథాంశంతో వస్తుందన్నది అసక్తికరంగా మారింది.




# లోకసభ ఎన్నికలు
# సిద్ధమవుతున్న పార్టీలు..

హైదరాబాద్, : యదార్థవాది ప్రతినిధి, జనవరి 30: లోక్‌సభ ఎన్నిల సమరానికి తెలంగాణలో అధికార కాంగ్రెస్‌తోపాటు, బీజేపీ, బీఆర్‌ఎస్ సమాయత్తం అవుతున్నాయి. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్.. అదే ఊపును లోక్‌సభ ఎన్నికల్లోనూ కొనసాగించాలని ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో ఇప్పటికే పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా మంత్రులు, సీనియర్ నాయకులకు బాధ్యతలు అప్పగించింది. ఇప్పటికే రెండుసార్లు సన్నాహక సమావేశాలు కూడా నిర్వహించారు. నామినేటెడ్ పదవుల ఆశచూపి లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం పనిచేయాలని సూచిస్తున్నారు. కష్టపడేవారికి పదవులు వస్తాయని చెబుతున్నారు.కాంగ్రెస్ తరఫున పోటీ చేసే అభ్యర్థుల జాబితాను కూడా సీఎం రేవంత్‌రెడ్డి సిద్ధం చేసినట్లు తెలిసింది. ఈమేరకు అధిష్టానానికి కూడా అందజేశారని ప్రచారం జరుగుతోంది. సొంత పార్టీ నేతలతోపాటు, ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చే ముగ్గురు, నలుగురి పేర్లు కూడా ఇందులో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇదిలా ఉంటే లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి సీనియర్ నాయకులు జీవన్‌రెడ్డి, వంశీచందర్‌రెడ్డి, మధుయాష్కీగౌడ్, రేణుకచౌదరి, అంజన్‌కుమార్ యాదవ్, జానారెడ్డి, జగ్గారెడ్డి, ఎమ్మెల్యే గడ్డం వివేక్ తనయుడితోపాటు బీఆర్‌ఎస్ సిట్టింగ్ ఎంపీ వెంకటేశ్‌నేత, కూడా కాంగ్రెస్ నుంచి పెద్దపల్లి ఎంపీ టికెట్ ఆశిస్తున్నారు. వీరితోపాటు అనేక మంది సీనియర్లు కూడా టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిన వారికి టికెట్ ఇచ్చే అవకాశం లేనట్లు తెలుస్తోంది.

తెలంగాణ నుంచే బీజేపీ ప్రచారం..: ఇక లోక్‌సభ ఎన్నికల ప్రచారాన్ని బీజేపీ తెలంగాణ నుంచే మొదలు పెట్టబోతోంది. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ఆదివారం తెలంగాణ పర్యటనకు వస్తున్నారు. మహబూబ్‌నగర్, కరీంనగర్, నల్లగొండ జిల్లాలో సభలు నిర్వహించనున్నారు. ఈమేరకు షెడ్యూల కూడా ఖరారైంది. లోక్‌సభ ఎన్నికల్లో ఈసారి తెలంగాణ నుంచి 10 స్థానాల్లో గెలవాలని బీజేపీ లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం ఉన్న సిట్టింగుల్లో బండి సంజయ్, ధర్మపురి అర్వింద్, కిషన్‌రెడ్డి పోటీ చేయడం దాదాపు ఖరారైంది. సోయం బాపురావు టికెట్‌పై అనుమానాలు ఉన్నాయి. ఆయన కాంగ్రెస్‌వైపు చూస్తున్నారు. దీంతో అక్కడ కొత్త అభ్యర్థిని బరిలో దించే అవకాశం ఉంది. ఇక మహబూబ్‌నగర్ నుంచి డీకే.అరుణ, జితేందర్‌రెడ్డి పోటీ చేసే అవకాశం ఉంది. దాదాపు అన్ని నియోజకవర్గాల్లో ముగ్గురు అభ్యర్థులను ఇప్పటికే ఎంపిక చేసినట్లు తెలిసింది. అమిత్‌షా పర్యటన తర్వాత అభ్యర్థుల ఎంపికపై క్లారిటీ వచ్చే అవకాశం కనిపిస్తోంది. ఫిబ్రవరి మొదటి వారంలో టికెట్లు కూడా ప్రకటించే అవకాశం కనిపిస్తోంది.

కరీంనగర్ ఆసక్తికరం..: ఇక లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ నేతల దృష్టి మొత్తం కరీంనగర్‌పైనే ఉంది. కరీనగర్ నుంచి బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ పోటీ చేయడం దాదాపు ఖాయమైంది. అలాగే ఇక్కడ బీఆర్‌ఎస్ నుంచి మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ పోటీ చేస్తారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. ఈమేరకు ఆయన ఇటీవల కరీంనగర్‌లో సమావేశం నిర్వహించి సోషల్ మీడియాపై దృష్టి పెట్టాలని కేడర్‌కు సూచించారు. ఇక్కడ పోటీ ప్రధానంగా బీజేపీ, బీఆర్‌ఎస్ మధ్యే ఉండే అవకావం ఉంది. కాంగ్రెస్‌కు ఇక్కడ సరైన అభ్యర్థి లేరు. మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అసెంబ్లీ ఎన్నిల్లో హుస్నాబాద్ నుంచి పోటీచేసి విజయం సాధించారు. మంత్రి కూడా అయ్యారు. దీంతో కొత్త అభ్యర్థిని బరిలో దించే అవకాశం కనిపిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన పురుమల్ల శ్రీనివాస్‌తోపాటు, వెలిచాల జగపతిరావు కుమారుడు రాజేందర్ కూడా టికెట్ ఆశిస్తున్నారు. అయితే ఇద్దరూ బీజేపీ, బీఆర్‌ఎస్ అభ్యర్థులకు దీటుగా లేరన్న అభిప్రాయం కాంగ్రెస్‌లోనే వ్యక్తమవుతోంది. మరోవైపు జీవన్‌రెడ్డిని కూడా కరీంనగర్ లేదా నిజామాబాద్ లోక్‌సభ బరిలో దించే అవకాశం కనిపిస్తోంది. ఇక నిజాబాబాద్ లోక్‌సభ ఎన్నికలు కూడా రసతవ్తరంగా మారే అవకాశం ఉంది. ఇక్కడి నుంచి సిట్టింగ్ ఎంపీ ధర్మపురి అర్వింద్ పోటీ చేయడం ఖాయం. బీఆర్‌ఎస్ అభ్యర్థిగా కవిత దిగుతారని తెలుస్తోంది. గత ఎన్నికల్లో నాడు సీఎంగా ఉన్న కేసీఆర్ కూతురు కవితను ఓడించి అర్వింద్ సంచలనం సృష్టించారు. ఆ ఎన్నికల్లో పసుపు బోర్డు హామీ ప్రధాన అంశంగా మారింది. బాండ్ పేపర్ రాసి ఇచ్చిన అర్వింద్ కాస్త ఆలస్యంగా అయినా పసుపు బోర్డు తెచ్చారు. దీంతో ఈసారి కూడా బీజేపీకే గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో కవిత నిజామాబాద్ కాకుండా మెదక్ టికెట్ ఆశిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

ఉనికి కోసం బీఆర్‌ఎస్..: ఇదిలా ఉండగా, అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన బీఆర్‌ఎస్ ఇప్పుడు ఉనికి కోసం పాకులాడుతోంది. లోక్‌సభ ఎన్నికల్లో గెలవకపోతే పార్టీ మనుగడే ప్రశ్నార్థకం అవుతుందని బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భావిస్తున్నారు. దీంతో ఇప్పటికే పార్టీ శ్రేణుల్లో నెలకొన్న నైరాశ్యం పొగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. పార్లమెంట్ నియోజవకర్గాల వారీగా సమీక్షలు నిర్వహించారు. కానీ, బీఆర్‌ఎస్ నుంచి పోటీ చేసేందు చాలా మంది వెనుకాడుతున్నట్లు తెలుస్తోంది. సిట్టింగుల్లో కూడా ఇద్దరు ముగ్గురు కాంగ్రెస్, బీజేపీ వైపు చూస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇదిలా ఉండగా, కరీంనగర్ నుంచి వినోద్‌కుమార్, చేవెళ్ల నుంచి రంజిత్‌రెడ్డి, మెదక్ నుంచి కేసీఆర్, నిజామాబాద్ నుంచి కవిత పోటీ దాదాపు కాయం. పెద్దపల్లి, నల్లగొండ, ఖమ్మం, మహబూబ్‌నగర్ నుంచి పోటీకి చాలా మంది వెనుకాడుతున్నట్లు తెలుస్తోంది. ఆయా నియోజకవర్గాల్లో పూర్తిగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలే గెలిచారు. దీంతో పోటీకి అభ్యర్థులను వెతికే పనిలో బీఆర్‌ఎస్ అధిష్టానం ఉంది.

## మహాత్మాగాంధీ స్ఫూర్తితో స్వచ్ఛతా కార్యక్రమాన్ని నిర్వహించాలి
### మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్ హైదరాబాద్, : యదార్థవాది ప్రతినిధి, జనవరి 30: జాతిపిత మహాత్మాగాంధీ స్ఫూర్తితో పట్టణాలు, గ్రామాల్లో స్వచ్ఛతా కార్యక్రమాలను నిర్వహించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం హుస్నాబాద్ పట్టణంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మున్సిపల్ కార్మికులనుసన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛతా కార్యక్రమంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. పట్టణాలు, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం బాధ్యతగా గుర్తించాలని సూచించారు. హుస్నాబాద్ పట్టణాన్ని కాలుష్య రహిత, ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దుకుందామని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛతా కార్యక్రమాలను సామాజిక బాధ్యతగా గుర్తించినప్పుడు పల్లెలు, పట్టణాలు సస్యశ్యామలంగా, పరిశుభ్రంగా విలసిల్లుతాయన్నారు. వాడవాడలా చెత్త సేకరణ చేసి పట్టణాలు, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతున్న పారిశుధ్య కార్మికుల సేవలు మరువలేనివన్నారు. గాంధీజీ లక్ష్యమైన స్వచ్ఛతా కార్యక్రమాన్ని నెరవేరుస్తున్న ఘనత పారిశుధ్య కార్మికులదేనని ప్రశంసించారు. హుస్నాబాద్ పట్టణానికి ఇప్పటి వరకు మూడు జాతీయ స్థాయి అవార్డులు రావడం హర్షనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకట్, వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## వైద్యరంగంలో సేవలందించడం అదృష్టంగా భావించాలి
### అంకిత భావంతో పేద ప్రజలకు వైద్యసేవలందించాలి
### జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



జయశంకర్ భూపాలపల్లి యదార్థవాది ప్రతినిధి, జనవరి 30:జిల్లాలోని ఔట్ సోర్సింగ్ మరియు కాంటాక్ట్ పద్ధతిలో కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న స్టాఫ్ నర్సు పోస్టులను అర్హులైన వారిని పరీక్షా నిర్వహించి రెగ్యులరైజ్ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ భవేష్ అన్నారు మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరం లో స్టాఫ్ నర్సుల తో సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడుతూ మొత్తం జిల్లాలో 87 మందిని ఎంపిక చేయగా ఇందులో పురుషులు 17 మంది 70 మంది మహిళల ను ఎంపిక చేయడం జరిగిందని కలెక్టర్ అన్నారు ఎంపికైన స్టాఫ్ నర్సులకు ఈనెల 31 వ తేదీన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు హైదరాబాద్ లోని లాల్ బహదూర్ స్టేడియంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన స్టాఫ్ నర్సు లకు నియామక పత్రాలు అందజేస్తారని ఇందుకుగాను మన జిల్లాలో ఎంపికైన 87 మంది స్టాఫ్ నర్సులను హైదరాబాద్ కు తరలించడానికి 3 ఆర్ టి సి బస్సులను ఏర్పాటు చేయడం జరుగుతుందని 31తేదీ ఉదయం 6: 30 నిమిషాలకు మహాదేవపూర్ నుండి ఒక బస్సు భూపాలపల్లి నుండి 2 బస్సులు బయలుదేరడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు కాబట్టి సమయపాలన పాటించి సరైన టైం కు చేరుకోవాలని అన్నారు ఇందులో కొంతమంది చిన్నపిల్లలు ఉన్నవారి కోసం వారి కుటుంబ సభ్యులకు వారితో పాటు ప్రయాణం చేయటానికి అవకాశం కలిపిస్తున్నామని కలెక్టర్ అన్నారు ఇందుకుగాను మార్గం మధ్యలో టిఫిన్ కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు బస్సులో ప్రయాణం చేసేవారు గమ్యాన్ని చేరుకొని కార్యక్రమ అనంతరం ఎదా విధిగా రావాలని ఒక బస్సులో వెళ్ళేటప్పుడు ఎంత మంది ప్రయాణం చేశారో అంత మంది తిరుగుప్రయాణం చేసే విధంగా సంబందిత అధికారులు చూసుకోవాలని కలెక్టర్ అన్నారు ఒక్కో బస్సు కు ఒక సీనియర్ అధికారి మరియు ఒక పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు ఈ సందర్భంగా రెగ్యులరైజ్ అయిన 87 మంది స్టాఫ్ నర్సులకు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ కె వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యాధికారి మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు

## కాలుకింద కంకర.. కళ్లల్లో దుమ్ము..
### జాతరకు వేళయే జనానికి తప్పని తిప్పలు



సిద్దిపేట యదార్థవాది ప్రతినిధిసిద్దిపేట జిల్లా రూరల్ మండల పరిధిలోని పుల్లూరు గ్రామంలో రోడ్డు విస్తరణలో బాగంగా నెల కిందట పాత డాంబర్ రోడ్డును తవ్విన కాంట్రాక్టర్లు దాని స్థానంలో కొత్త రోడ్డును నిర్మించడం మరిచి, కంకర పరిచి వదిలేసారు. సిద్దిపేట నుండి గ్రామంలోకి వచ్చే మార్గాన్ని పునరుద్ధరించేందుకు కాంట్రాక్టర్ కిలో మీటరుకు పైగా తారు తొలగించి కంకర పరివగా, ఇప్పుడు చేతులెత్తేయడంతో తమకు ఇబ్బందిగా మారిందని గ్రామస్తులు, వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మార్గం గుండా నిత్యం 20 గ్రామాల నుంచి ప్రజలు పలు రకాల వాహనాలపై రాకపోకలు సాగిస్తుంటారు. ఈ కంకర పరిచిన రోడ్డుపై ద్విచక్ర వహనాలపై వెళ్లాలంటే అక్కడ వెలువడుతున్న దుమ్ముతో ఇబ్బందిగా మారుతుంది. వారం రోజుల్లోనే పూల్లూరు బండలక్ష్మి నరసింహ స్వామి జాతర జరగనుండగా, ఈ జాతర కు ఇతర జిల్లాల నుండి కూడా లక్షల మంది తరలి రానుండగా, వాహనదారులకు ఇబ్బందులు తప్పేలా లేవు. ఈ విషయం మై స్థానిక అధికారులు కాంట్రాక్టర్ లు వెంటనే స్పందించి పనుల పూర్తికి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఉడుత ఊపులకు.. కుక్క అరుపులకు గులాబీ శ్రేణులు దడవవు : జగదీశ్‌రెడ్డి



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 30:ఉడుత ఊపులకు, కుక్క అరుపులకు గులాబీ శ్రేణులు దడవవని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. మేడ్చల్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రసంగించారు. మోదీ సర్కార్ నిర్ణయాలు తీసుకున్న ఫలితంగానే ఓడిపోయామన్నారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి పరిశీలన జరుపకుండానే ఢిల్లీలో కూర్చుని కాళేశ్వరం మీద ఎన్నికలకు రెండురోజుల ముందట విడుదల చేసిన నివేదికనే ఇందుకు తార్కాణమన్నారు. అప్పటికీ, ఇప్పటికీ తెలంగాణ ప్రజలు గులాబీ బాస్ కేసీఆర్ వెంటే ఉన్నారని తేల్చిచెప్పారు. కేసులకు, దాడులకు గులాబీ శ్రేణులు భయపడరని స్పష్టం చేశారు.అధికార పార్టీ అరాచకాలపై గులాబీ దండు తిరగబడితే పాలక కాంగ్రెస్ పక్షం పత్తా దొరకదంటూ హెచ్చరించారు. అదే జరిగితే కాంగ్రెస్ పాలకులు ఢిల్లీలో తల దాచుకోవాల్సిన దుస్థితి ఎదురవుతుందన్నారు. దాడులతో రెచ్చిపోతే ఉపేక్షించేది లేదన్నారు. మొన్న సూర్యాపేట, నిన్న భోనగిరి జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి ఉదంతాలను ఆయన వివరించారు. అధికారం ఉంది కదా అని అహంకారంతో ప్రవర్తిస్తే తెలంగాణ సమాజం ఉపేక్షించబోదన్నారు. నిజాం నవాబులను తరిమిన గడ్డ ఇదని అంతకంటే కాంగ్రెస్ పాలకులు ఎక్కువ కాదన్నారు. కొందరు రండలు కేసులు పెడతామంటూ బెదిరింపులకు దిగుతున్నారని ఈ ఉడుత ఊపులకు, కుక్క అరుపులకు గులాబీ శ్రేణులు దడవారన్నారు.మీరు ఆంధ్రాబాస్ వద్ద మొకరిల్లిన రోజునే మెడలు వంచి తెలంగాణ సాధించిన నేత కేసీఆర్ లాంటి నేత సారథ్యంలో పని చేసిన గులాబీ దండును ఎవరూ ఏమీ చెయ్యలేరన్నారు. ఆ మాటకు వస్తే తెలంగాణ మాదని ఎంత మాత్రం మీది కాదన్నారు. కేసీఆర్ సాధించిన రాష్ట్రంలో ముఖ్యమంత్రి, మంత్రి పదవులతో పాటు టీపీసీసీ, టీ బీజేపీ ఇతర పార్టీలకు సారథ్యం వహిస్తున్నారన్నారు. అది కేసీఆర్ భిక్ష మాత్రమేనని స్పష్టం చేశారు. పైసలున్నా కాంగ్రెస్ పాలకులకు పాలన చేత కాదని దుయ్యబట్టారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఎదిగిన వారికి మాత్రమే పాలనానుభవం ఉంటుందన్నారు. చంద్రబాబు చెప్పులు మోసిన వారికి, వైఎస్సార్ బూట్లు నాకినోళ్లకు పాలనా అనుభవం ఎక్కడిదన్నారు. అప్పులు చెయ్యమన్నదే కాంగ్రెస్ పార్టీ నేతలని.. ఆ అప్పు మాఫీ చేయాలని అడిగితే చెప్పులతో కొట్టండి, కాలర్ పట్టి నెట్టండి అంటూ స్వయంగా మంత్రులు మాట్లాడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. దాంతో పాలనానుభవం ఏ పాటిదో అన్నది ఇట్టే తేలిపోతుందన్నారు. ఇదేనా తెలంగాణా సమాజం కోరుకున్న మార్పు అంటూ కాంగ్రెస్ పాలకులపై మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి విమర్శించారు.

## బడ్జెట్‌లో రైల్వేకు భారీగా కేటాయింపులు..!
### రూ.3లక్షలకోట్లకు పెరిగే ఛాన్స్..!

ఢిల్లీ: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి ఒకటిన మోదీ ప్రభుత్వం 2.0 మధ్యంతర బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు. ఈ బడ్జెట్‌లో ప్రభుత్వం రైల్వేలపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు తెలుస్తున్నది. కేంద్రం ఈ సారి రైల్వే బడ్జెట్‌లో కేటాయింపులు పెంచే అవకాశాలు కనిపిస్తున్నాయి. రైల్వేలకు కేటాయింపులు రూ.3లక్షల కోట్లకు పెంచే అవకాశం ఉన్నట్లు భావిస్తున్నారు. అలాగే వందే భారత్ రైళ్ల రోలింగ్‌పై ప్రభుత్వం దృష్టి సారించనున్నట్లు తెలుస్తున్నది. 2023 బడ్జెట్‌లో రైల్వేలకు మోదీ సర్కారు రూ.2.4లక్షల కోట్లు కేటాయించింది. ఈ సారి బడ్జెట్‌లో ఎక్కువ భాగం ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా కేటాయింపులు ఉంటాయని రైల్వే వర్గాలు తెలిపాయి.

## తెలంగాణకు పరిమితం కానున్న బీఆర్‌ఎస్




హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 30:రాజకీయాల్లో ఏమైనా జరగొచ్చు. నిన్నటి మాట నేడు మారిపోవచ్చు. నిన్న పరిస్థితి రేపు ఉండకపోవచ్చు. సో.. రాజకీయాల్లో నాయకులకు వ్యూహాలు ఎప్పటికప్పుడు మారిపోతుంటాయి. ఇప్పుడు తెలంగాణప్రధాన ప్రతిపక్షం భారత్ రాష్ట్ర సమితికూడా తన వ్యూహాలను మార్చుకున్నట్టు తెలుస్తోంది. పరిస్థితులు ప్రభావాలు.. కీలక అంశాలు.. ఎదురవుతున్న సవాళ్లు.. ఇప్పటికే ముంచెత్తిన కష్టాలు వంటి వాటిని పరిగణనలోకి తీసుకుని బీఆర్ ఎస్ తన వ్యూహాన్ని పరిమితం చేసుకుందని పక్కా సమాచారం. తెలంగాణ ఉద్యమం కోసం.. అలుపెరుగని పోరాటం చేసిన కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఈ క్రమంలోనే తెలంగాణ రాష్ట్రసమితి పార్టీని స్థాపించి.. ఎన్నికల్లో విజయం దక్కించుకున్నారు. రాష్ట్రాన్ని సైతం ఇదే పేరుతో సాధించారు. వరుసగా తెలంగాణలో ఆయన అధికారంలోకి కూడా వచ్చారు. అయితే.. రెండో దఫా అధికారంలోకి వచ్చాక కేసీఆర్.. తన పార్టీని జాతీయ స్థాయిలో విస్తరించాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలోనే టీఆర్ ఎస్‌ను కాస్తా.. భారత రాష్ట్రసమితిగా మార్చారు. ఈ పార్టీని దేశవ్యాప్తంగా ప్రచారంలోకి తీసుకువచ్చి 2024 పార్లమెంటు ఎన్నికల్లో ఇతర ప్రాంతీయ పార్టీలను కూడగట్టి 'తృతీయ పక్షం' ఏర్పాటుకు వ్యూహం సిద్ధం చేశారు. ఈ క్రమంలో కర్ణాటక, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, మహారాష్ట్ర సహా బిహార్, ఉత్తరప్రదేశ్‌లలో తనతో కలిసి వచ్చే వారిని కలుపుకొని ముందుకు సాగాలని భావించారు. మొత్తంగా కేంద్రంలోని బీజేపీ సర్కారుపై ఒక పెద్ద యుద్ధమే ప్రకటించారు. ఇతర పార్టీలకు కూడా ప్రాధాన్యం ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలోనే తమిళనాడుకు ఒకటికి పదిసార్లు కేసీఆర్ వెళ్లారు. ఇక, మహారాష్ట్రకు కూడా ఇలానే పయనమయ్యారు. తన వ్యూహాలను వివరించి.. జాతీయ స్థాయిలో మోడీ ప్రభుత్వంపై పోరాడదామన్నారు. జాతీయ స్తాయిలో చక్రం తిప్పాలని అనుకున్న మాజీ సీఎం కేసీఆర్ ఇప్పుడు యూటర్న్ తీసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ ఎస్ పార్టీని కేవలం రాష్ట్రానికే పరిమితం చేయాలని నిర్ణయించుకున్నట్టు తెలి సింది. పార్టీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో అంతర్గతంగా ఈ నిర్ణయం వైపే కేసీఆర్ మొగ్గు చూపినట్టు విశ్వసనీయ సమాచారం. మరి ఇలా ఎందుకు జరిగినట్టు ? బీఆర్ ఎస్ గా పార్టీని మార్చడం వెనుక ఉన్న వ్యూహాన్ని హటాత్తుగా ఎందుకు మార్చుకున్నారనేది ఆసక్తికర విషయం. దీనికి ప్రధానంగా.. తెలంగాణలో మూడో సారి కూడా గెలుస్తామని అనుకున్న పార్టీ ఓడిపోవడం, కేంద్రంలో మోడీ ప్రభుత్వం, ఆయన వ్యక్తిగత ఇమేజ్ కూడా రెట్టింపు అయిందన్న సంకేతాలు, ప్రాంతీయ పార్టీలతో సమన్వయ లేమి వంటివి కారణాలుగా ఉన్నాయని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. దీనికి తోడు అనారోగ్య సమస్యలు కూడా వెంటాడుతున్నాయి.

ఇక, వీటితో పాటు కంటికి కనిపించని రెండు కారణాలు ఉన్నాయని కూడా చెబుతున్నారు. మాజీ సీఎం కుమార్తె కవితపై లిక్కర్ కేసు ఉండడం, రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులపై అవినీతి మరకలు పడిన దరిమిలా.. దూకుడు తగ్గిస్తేనే మంచిదని సార్ నిర్ణయించినట్టు ప్రచారం జరుగుతోంది.

మొత్తానికి బీఆర్ ఎస్ .. ఈ సారికి తెలంగాణకే అందునా.. 17 పార్లమెంటుస్థానాల్లో కేవలం 16 స్థానాల(ఒకటి ఎంఐఎంకు ఇస్తారు)కే పరిమితం కానుంది. అయితే.. కేసీఆర్ తీసుకున్న ఈ నిర్ణయం.. పార్టీ భవిష్యత్తుపై ప్రభావం పడుతుందని పరిశీలకులు చెబుతున్నారు. ఇప్పుడు పోటీ చేయకపోతే.. మరో ఐదేళ్లపాటు ఎదురు చూడడంతోపాటు అప్పటికి పరిస్థితులు ఎలా మారతాయో కూడా ఊహించలేమని కూడా వారు చెబుతున్నారు.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022, RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.